


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 19 సెప్టెంబర్ 2025 16 పేజీలు




# తెలంగాణ మహిళలకు.. దసరా పండుగ కానుక

- రెండు చీరలు పంపిణీ చేయనున్న ప్రభుత్వం
- గతంలో విమర్శలు... ఈసారి నాణ్యతపై దృష్టి
- పండుగకు సరికొత్త రంగులు

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి**



తెలంగాణ ఆడబిడ్డలకు ఈ ఏడాది దసరా పండుగ ప్రత్యేకంగా మారనుంది. బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మహిళకు రెండు చీరలు అందించే నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి మహిళకు రెండు చీరలు ఇవ్వబోతోంది. ఒక్కో చీర విలువ రూ.800 ఉండగా, మొత్తం రూ.1600 విలువైన వస్త్రాలను ఉచితంగా అందించనుంది.ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల చీరలు పంపిణీ చేయనున్నారు. ఈ పంపిణీ కార్యక్రమం సెప్టెంబర్ 22 నుంచి 30 వరకు ప్రతి నియోజకవర్గంలో, గ్రామ స్థాయి వరకు విస్తృతంగా జరుగనుంది. జిల్లా స్థాయిలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాలు పాల్గొనేలా ప్రణాళిక సిద్ధమవుతోంది. 2లో





# ఘనంగా “ఆది” జన్మదిన వేడుకలు



**సూర్య రుద్రంగి**

వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు రుద్రంగి మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సామ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన సందర్భంగా వేడుకలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. జన్మదిన సందర్భంగా ఇంటి ఇలవేలపైన రుద్రంగి (మిగతా 2లో)

### వామన్ రావు దంపతుల హత్య కేసులో

# విచారణ ప్రారంభించిన సిబిఐ

- హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించిన అధికారులు
- వామన్ రావు తండ్రి నుంచి వివరాలు సేకరణ

**సూర్య మంథని**

కమాన్‌పూర్ మండలం కల్వచర్ల వద్ద ప్రధాన రహదారిపై 2021 ఫిబ్రవరి 17న జరిగిన అడ్వకేట్ గట్టు వామన్ రావు, నాగమణి దంపతుల హత్య దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కేసును రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకి అప్పగించిన విషయం అందరికీ తెలిసిందే. అడ్వకేట్ వామన్ రావు దంపతుల హత్య కేసులో సీబీఐ విచారణ ప్రారంభమైంది.గురువారం పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుంజపడుగులో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అధికారులు విచారణ చేపట్టారు. హైకోర్టు (మిగతా 2లో)



# తెలంగాణ మహిళలకు దసరా పండుగ కానుక

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి**

**- గతంలో విమర్శలు - ఈసారి నాణ్యతపై దృష్టి**

బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పంపిణీ చేసిన బతుకమ్మ చీరలు నాసిరకమని మహిళల నుండి తీవ్ర విమర్శలు వచ్చాయి. రంగులు వదులుకోవడం, చీరలు చిరిగిపోవడం, మన్నిక లేకపోవడం వంటి సమస్యలు ఎదురవడంతో వాటిని చాలామంది మహిళలు వాడటానికి నిరాకరించారు. ఆ అనుభవాలను దృష్టిలో పెట్టుకొని, ఈసారి రేవంత్ సర్కార్ ఉత్తమ నాణ్యత, ఆకర్షణీయ రంగులు కలిగిన చీరలను ఎంపిక చేసింది. చేనేత కార్మికులకు ఉపాధి ఈ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలోని 6 వేల మందికి పైగా చేనేత కార్మికులకు ఉపాధి లభించిందని అధికారులు వెల్లడించారు. తెలంగాణ చేనేత పరిశ్రమకు ఇది మద్దతు ఇచ్చే పెద్ద అవకాశంగా మారిందని అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

**- పండుగకు కొత్త రంగులు**

బతుకమ్మ, దసరా పండుగలు తెలంగాణ ఆడబిడ్డలకు ఆత్మీయమైనవి. ఈ సందర్భంలో ప్రభుత్వం ఇస్తున్న ఈ కానుక సాధారణ బహుమతి మాత్రమే కాక, ప్రభుత్వ నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తుందంటున్నారు నిపుణులు. గ్రామీణ మహిళల నుండి నగర మహిళల వరకు అందరూ దీనిని స్వాగతిస్తున్నారు.ప్రతి ఆడబిడ్డ




కొత్త చీర కట్టుకోవాలన్న ఆకాంక్షను గౌరవిస్తూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పండుగ ఉత్సవాలకు మరిన్ని రంగులు అద్దనుంది. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు “ఇది నిజమైన దసరా కానుక”గా భావిస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా ఆది జన్మదిన వేడుకలు

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రహ్లాద పర్వతంపై కొలువైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జన్మదిన సందర్భంగా ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ చైర్మన్ కొమిరె శంకర్ మేళతాళాలు పూర్వకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని అందించారు. జన్మదిన వేడుకలు పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేకును ఆయన కట్ చేశారు. జన్మదిన సందర్భంగా పార్టీ కార్యకర్త, మహిళా సంఘాల ప్రతినిధులు, సభ్యులు, నాయకులు ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**- ఆది జన్మదిన సందర్భంగా అన్నదానం**

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా మాజీ సర్పంచ్ తర్రే ప్రభలత - మనోహర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణంలో అన్నదానం, స్వీట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**- రక్తదాన శిబిరం**

వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా రుద్రంగి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర గంగా నర్సయ్య ఆధ్వర్యంలో డాక్టర్ ఎమ్ ఎల్ ఎన్ రెడ్డి రెడ్ క్రాస్ బ్లడ్ సొసైటీ కరీంనగర్ గారి సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. సుమారు 35 మంది యువకులు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేశారు.

**- తండ్రికి తనయుడి శుభాకాంక్షలు**

ఎమ్మెల్యే ప్రభుత్వ, విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా ఆయన తనయుడు ఆది కార్తీక్ మండల కేంద్రంలో జరిగిన వేడుకల్లో పాల్గొని తండ్రికి స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత - మనోహర్, సొసైటీ డైరెక్టర్లు కేసిరెడ్డి నర్సారెడ్డి, కొమ్ము రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమ్ జలపతి, నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మాడిశెట్టి అభిలాష్, పల్లి గంగాధర్, గండి నారాయణ, పిడుగు లచ్చిరెడ్డి, తర్రె లింగం, ఎర్రం రాజలింగం, జక్కు మోహన్, జక్కు వంశీ, జక్కుల లక్ష్మీనర్సయ్య, పూదరి మహిపాల్, సుర యాదయ్య, ఎర్రం అరవింద్, చెలుకల శ్రీకాంత్, మోతే నర్సయ్య, దయ్యాల శ్రీనివాస్, దాసరి గంగరాజం, అక్కెనపల్లి శ్రీనివాస్, గండి అశోక్, తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి వుంటేనే భవిష్యత్తు లో క్రైం లకు దూరం.

**- జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటి జడ్జి రాధిక జాస్వాల్ - ఇల్లంతకుంట హై స్కూల్ విద్యార్థులకు చట్టాలపై అవగాహన.**

**సూర్య. ఇల్లంతకుంట**

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి వుంటేనే భవిష్యత్తులో ఎలాంటి క్రైంలను చేయకుండా దూరంగా వుండేలా చేస్తాయని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ జడ్జి రాధిక జాస్వాల్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోఎడపల్లి అపర్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజన్న సిరిసిల్ల జిల్లా వారి సహకారంతో చట్టాలపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా లీగల్ సర్వీసెస్ అథారిటీ జడ్జి రాధిక జస్వాల్ మాట్లాడుతూ విద్యార్థులకు సంబంధించినటువంటి హక్కుల గురించి పోక్సో చట్టంపై, డ్రగ్స్అలవాటు వలన జరిగే ప్రమాదాలకు సంబంధించి జిల్లా కోర్టు నుంచి



సుప్రీంకోర్టు వరకు గల చట్టాలకు గల అధికారాలను అవగాహన కల్పించారు.ఏడపల్లి అపర్ణ ఫౌండేషన్ అధ్యక్షులు, హైకోర్టు అడ్వకేట్ ఏడపల్లి హరీష్ మాట్లాడుతూ లీగల్ సర్వీసెస్ కార్యక్రమాల వలన విద్యార్థులు విధ్యాబ్యాసంలోని అన్నీ చట్టాలపై అవగాహన పెంచుకువాలని, నేటి బాలలే రేపటి పౌరలుగా ఏదిగి ఈ దేశ అభివృద్ధికి భాగస్వాములు అయ్యేలా ముందు వరసలో నిలిచేలా వుండాలన్నారు. ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత మాట్లాడుతూ లీగల్ సర్వీసెస్ కార్యక్రమాన్ని ఏర్పాటుకు కృషి చేసిన ఎడపల్లి అపర్ణ ఫౌండేషన్,డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సిరిసిల్ల జిల్లా వారికి కృతజ్ఞతలు తెలిపారు.విద్యార్థులకు చట్టాలపై అవగాహన వుంటే ఎంతగానో దోహదపడతా యన్నారు. అనంతరం జడ్జి, అడ్వకేట్ లు విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.మహేష్ చంద్ర,ఆర్. రమణారెడ్డి, మంజుల,లత,పి.అనిల్ కుమార్,పి. సునీత,ఏ. కవిత,స్వప్న,సి.హెచ్. సంపత్ రావ్,సత్తయ్య ,ఫయాజ్ మొహమ్మద్, ఎస్. సుజాత దేవి,విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆన్ లైన్ గేమ్‌కు యువకుని బలి

**- గేమ్ ఆడవద్దు అన్నందుకు ఆత్మహత్య**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల పట్టణ కేంద్రంలో మరో యువకుడు ఆన్లైన్ గేమ్ కు బలి కావడంతో పట్టణంలో విషాదం నెలకొంది. విద్యానగర్ కు చెందిన రాహుల్ అనే యువకుడు బీటెక్ డిస్కంటిన్యూ చేసి ఖాళీగా ఉంటూ ఇంట్లో రోజు ఆన్లైన్ గేమ్స్ ఆడుతుండేవాడు. తల్లిదండ్రులు యువకుడిని గేమ్ ఆడదని మందలించడంతో మనస్థాపానికి గురైన యువకుడు ఉరివేసుకొని బలవన్ మరణానికి పాల్పడ్డాడు.. యువకులు ఇలా ఏ పని పాట లేకుండా భారంగా మారుతూ వారిని తమ మంచి కోసం మందలిస్తే ఈ విధంగా ఆత్మహత్యలు చేసుకోవడం తల్లిదండ్రులకు తీరని ఆవేదనగా మారింది. జిల్లాలో ఈమధ్య జరిగిన ఇలాంటి సంఘటన మరువక ముందే మళ్లీ అదే విధంగా జరగటం ఎదిగిన కొడుకులు ఈ విధంగా ఆత్మహత్యలకు పాల్పడుతూ ఉండడం జగిత్యాల జిల్లాలో కలకలం రేపింది.



# వామన్ రావు దంపతుల హత్య కేసులో విచారణ ప్రారంభించిన సిబిఐ

**(మొదటి పేజీ తరువాయి)**

న్యాయవాదులు గట్టు వామన్‌రావు, నాగమణి దంపతుల హత్య కేసులో ఏడుగురు నిందితులు బెయిల్‌పై ఉన్నారు.వామన్‌రావు దంపతుల హత్య కేసులో మాజీ ఎమ్మెల్యే హస్తం ఉందని తండ్రి కిషన్‌రావు ఆరోపణల నేపథ్యంలో సీబీఐ అధికారులు విచారణ ప్రారంభించారు. అనంతరం మంథని కోర్టు ప్రాంగణంలో వామన్ రావు తండ్రి కిషన్ రావు,వామన్ రావు తమ్ముడు చంద్రశేఖర్ నుంచి వివరాలను సీబీఐ అధికారులు సేకరించారు.అనంతరం హత్య జరిగిన ప్రదేశాన్ని సీబీఐ అధికారులు పరిశీలించారు.ఈ నేపథ్యంలో మంథని లోకి సీబీఐ ఎంట్రీ ఇవ్వడంతో ఏం జరుగుతుందోనని పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. సిబిఐ వారి వెంట గోదావరిఖని ఏసీపి రమేష్ పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ జన్మదిన వేడుకలు.

**- గోవిందా రాజుల స్వామి వారిని దర్శించుకున్నా ప్రభుత్వ విప్.**

**సూర్య చందుర్తి.03**

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదినం సందర్బంగా చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని శ్రీ గోవిందరాజుల స్వామివారిని అయన దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఆలయ పూజారి పుష్పగుచ్చలచే అయన కు ఘన స్వాగతం పలికారు.

**- డప్పులు పంపిణీ చేసిన విప్**

ఫ్యాక్స్ మాజీ చైర్మన్ ముసుకు ముకుంద రెడ్డి ఆధ్వర్యంలో 36 మంది కి దప్పులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా అందజేశారు.

**- కేక్ కట్ చేసిన విప్**

సనుగుల గ్రామ శాఖ,చందుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ పాల్గొని కేక్ కట్ చేసి స్విట్లు పంపిణి చేసి ఆనందోత్సవాల మధ్య వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి సేకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలో పత్తి పంట సేకరించే ందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పత్తి కొనుగోలుపై సంబంధిత




అధికారులు, ట్రేడర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 44 వేల 885 ఎకరాల్లో పత్తి సాగైందని, 5 లక్షల 38 వేల 620 క్వింటాళ్ల దిగుబడి అంచనా వేశామని తెలిపారు. జిల్లాలోని కరీంనగర్, జమ్మికుంట, చొప్పదండి, గోపాలరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని 15 జిన్నింగ్ మిల్లుల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలుపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పత్తి కొనుగోళ్లకు రైతుల ఆధార్ ప్రమాణికమని, రైతులందరు తమ బ్యాంక్‌ఖాతాలను ఆధార్‌తో అనుసంధానం, కపాస్ కిసాన్ ఆప్ లో నమోదు చేసుకునే విధంగా వ్యవసాయశాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిన్నింగ్ మిల్లులలో మరమ్మతులు పూర్తి చేసుకోవాలని, ఫైర్ సేఫ్టీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, జిల్లా మార్కెటింగ్ అధికారి షాబుద్దీన్, జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి, జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ రెడ్డి, సీసీఏ, విద్యుత్ తదితర శాఖల అధికారులు, ట్రేడర్లు తదితరులు పాల్గొన్నారు

# హుజురాబాద్‌కు 20 మంది జిపిఓల కేటాయింపు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మండలంలోని వివిధ గ్రామాల రెవిన్యూ అవసరాల కోసం ప్రభుత్వం 20 మంది జిపిఓ లను కేటాయించినట్లు హుజురాబాద్ తహశీల్దార్ కే. కనుకయ్య తెలిపారు. మండలంలో 20 గ్రామాలు ఉండగా రెవిన్యూ అవసరాల కోసం ప్రభుత్వం 20 మంది గ్రామ పరిపాలన అధికారు(జిపిఓ)లను కేటాయించగా వారిని వివిధ గ్రామాలకు సర్దుబాటు చేసినట్లు ఆయన తెలిపారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 19 సెప్టెంబర్ 2025




## జిల్లా పాలనాధికారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను ప్రజా పాలన దినోత్సవంలో అవమానించిన జిల్లా కలెక్టర్‌పై చర్యలు తీసుకోవాలని బీసీ సంఘాలు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవంలో జిల్లా కలెక్టర్ ప్రోటోకాల్ పాటించకుండా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను అవమానపరిచి అగౌరపరచినందున అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం,బీసీ కుల సంఘాలు,దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన అనంతరం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు,బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు గడ్డం నరసయ్య, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బొప్పా దేవయ్య, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము,పద్మశాల సంఘం పట్టణ అధ్యక్షుడు గోలి



వెంకటరమణ,అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కత్తెర దేవదాసు,మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు రాగుల రాములు, ఎస్సీ ఎస్టీ సంఘం జిల్లా అధ్యక్షుడు కంసాల మల్లేశం,బీసీ సేన జిల్లా అధ్యక్షుడు బట్టు ప్రవీణ్,బీసీ సంఘం పట్టణ అధ్యక్షుడు తడక కమలాకర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన తెలియజేసి మాట్లాడారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే బీసీ బిడ్డ ఆది శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేస్తున్న క్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ జా ఫోటోకాల్ పాటించకుండా మధ్యలోనే వచ్చి తన కారు సైరన్ సౌండ్ మోగించి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ని,ప్రజా పాలన దినోత్సవాన్ని అగౌరపరిచి అవమానించారన్నారు. ఉద్దేశపూర్వకంగా ఒక బీసీ బిడ్డ ఆయన ఆది శ్రీనివాసును ప్రోటోకాల్ పాటించకుండా అవమానపరిచిన కలెక్టర్ సందీప్ కుమార్ జా ఆది శ్రీనివాస్ కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. చట్టరీత్యా చర్య తీసుకోవాలని ఎస్పీకి ఫిర్యాదు చేశామన్నారు. పై అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చారన్నారు. ఆది శ్రీనివాస్ పై జరిగిన అవమానం కాదని యావత్తు బీసీలకు జరిగిన అవమానంగా మేము భావిస్తున్నామన్నారు. చర్యలు తీసుకోకపోతే నిరసన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంబాల దేవరాజు,రాగుల జగన్,బట్టు ప్రవీణ్, తడక కమలాకర్,కంచర్ల రాజు,రవీందర్, మల్లేశం, ఇల్లంతకుంట తిరుపతి,నల్ల శ్రీకాంత్, సామల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## వెదురు ఉత్పత్తులను ప్రోత్సహించాలి

**- మేదరి సంఘం జిల్లా అధ్యక్షులు కోన బాలశేఖర్**

**02 సూర్య రాజన్న సిరిసిల్ల.**



ప్రపంచ వెదురు దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జిల్లా మేదరి సంఘం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కోన బాల శేఖర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలని, వెదురు ఉత్పత్తులను ప్రోత్సహించాలని,తద్వారా చేతి వృత్తిదారులకు చేయూతను అందించాలని కోరారు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోన శ్రీనివాస్ మాట్లాడుతూ వాతావరణ సమతుల్యతను కాపాడుతున్న వెదురు గొప్పతనాన్ని కొనియాడారు. ప్రజలందరూ ప్రకృతి ప్రసాదించిన వెదురును, వెదురుతో తయారు చేసిన వస్తువులను ప్రోత్సహించాలన్నారు, ఈ సందర్భంగా మేదరులు, వెదురుతో తయారుచేసిన వస్తువులను, కళాఖండాలను ప్రదర్శించారు. ప్లాస్టిక్ తో తయారుచేసిన వస్తువులను వాడవద్దంటూ ప్లాస్టిక్ తో మనిషికి, భూమికి, ప్రకృతికి జరిగే నష్టాన్ని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రకృతి సిద్ధంగా వెదురుతో తయారుచేసిన వస్తువులు వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోన శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు కోన బాలశేఖర్, జిల్లా కోశాధికారి బొల్లం రామ్ సాగర్, జిల్లా ప్రచార కార్యదర్శి వేముల అంజయ్య, సిరిసిల్ల మండల అధ్యక్షుడు పోతు బాలయ్య, గంభీరావుపేట మండల అధ్యక్షుడు పోతు దేవయ్య, చందుర్తి మండల అధ్యక్షుడు రేషం రామస్వామి, రేషం శ్రీనివాస్, పోతు లక్ష్మీ రాజం, ఇందూరి ఎల్లయ్య, బొల్లం రాజయ్య, అలిపి రెడ్డి బాలకృష్ణ, కనికరం రాజు, కనికరం రాజయ్య, మరియు పెద్ద సంఖ్యలో మేదరులు పాల్గొన్నారు.

## నాగారం గ్రామానికి ఆర్టీసీ బస్సు...

**- విప్‌కు పాలాభిషేకం చేసిన గ్రామస్తులు**

**సూర్య కోనరావుపేట**





కోనరావుపేట మండలం నాగారం గ్రామానికి గత ఆరేళ్లుగా విద్యార్థులకు కాలేజీ వెళ్లేందుకు సరైన సమయానికి ఆర్టీసీ బస్సు లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి వేములవాడ డిపో నుండి బస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి బస్సు వేసినందుకు గ్రామస్తులు,విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఫోటోకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగభూషణం మాట్లాడుతూ... గత కొన్నేళ్లుగా గ్రామానికి ఆర్టీసీ బస్సు లేక గ్రామస్తులు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కనగర్తి బస్సు ఒకటే వస్తున్న సమయానికి రాకపోవడంతో రవాణా సౌకర్యం లేక తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామానికి తారు రోడ్డు వేసి వేములవాడ డిపో బస్సును ఏర్పాటు చేసినందుకు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్రోల్ల భాస్కర్, బొమ్మన భాస్కరరావు, నాగరాజు, కిషన్, విద్యార్థులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

**సూర్య గంభీరావుపేట**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కానుకగా కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి ఎంపీ బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని సిఎస్ఆర్ నిధులతో సమకూర్చిన సైకిళ్లను గంభీరావుపేట మండలం ముచ్చర్ల, 18 దమ్మన్నపేట 18 సైకిల్లను ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో బిజెపి నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దమ్మన్నపేట ముచ్చర్ల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, వెంకటేశ్వర రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్, మండల ప్రధాన కార్యదర్శిలు తొట్ల మల్లేష్ యాదవ్ విగ్నేష్ గౌడ్, నాయకులు గంట అశోక్ రాజేందర్ రెడ్డి వాజీదు హుస్సేన్ డాక్టర్ సత్యనారాయణ నర్సింలు మోహన్ సర్వోత్తమ్ చంద్రం పుల్యా నాయక్ మహేష్ యాదవ్ దేవేందర్ నాయక్ భాస్కర్ సత్యం విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తడగొండ సబ్ సెంటర్ ఆరోగ్య అధికారి సత్యేంద్రనాథ్ సందర్శించరు..

**సూర్య బోయినపల్లి**

మండలం తడగొండ గ్రామ సబ్ సెంటర్‌ను రాష్ట్ర ఆరోగ్య సత్యేంద్రనాథ్ అధికారి గురువారం సందర్శించారు. ఆయన సందర్భంగా గ్రామంలో ఐదు



రకాల వ్యాధులు బిపి, షుగర్, క్యాన్సర్, గొంతు క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్, వ్యాధులపై రికార్డ్స్ చూశారు. ఎన్సిడి అధికారి వినోద్, సూపర్వైజర్ హేమలత, ఏఎన్ఎం వసంత ఉన్నారు.

## అంగన్వాడి కేంద్రం ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో భీమ జయ శిల

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండల ములోని తడగొండ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో భీమ జయ శిల.



గ్రామంలో పాఠశాల వంటగదిని సందర్శించి పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుమలత, అంగన్వాడి టీచర్ రాజమణి, ఉపాధ్యాయులు,కారోబార్ చెలిమెల్ల బాబు, ఫీల్డ్ అసిస్టెంట్ కళ్యాణి తదితరులున్నారు.

## ఘనంగా ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**- ఆది శ్రీనివాస్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ శ్రేణులు**

**సూర్య గంభీరావుపేట**



వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి ఆది శ్రీనివాస్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుకొని జన్మదిన సంబరాలు నిర్వహించారు. హమీద్ మాట్లాడుతూ,ఈ ప్రాంత అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం నిత్యం పనిచేస్తూ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థాన భక్తులకు మరింత సౌకర్యవంతంగా ఉండేలా కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు కోటలింగం ఏడబోయిన ప్రభాకర్ నాయకులు అక్క పెల్లి బాలయ్య రాజశేఖర్ గౌరీ శంకర్ బాలయ్యలతో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 3.27 టిఎంసిలతో నిండు కుండలా అన్నపూర్ణ

**సూర్య. ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామ సమీపంలోని అన్నపూర్ణ రిజర్వాయర్ లోకి ఒక పంపు ద్వారా నీటి ఎత్తిపోత కొనగుతుంది. 3.5 టిఎంసిల సామర్థ్యంగల రిజర్వాయర్ లో 3.27టిఎంసి నీరు చేరడంతో నిండు కుండైంది. మిడ్ మానేరు నుండీ 3200 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోయగా, 11 వ ప్యాకేజిలోని రంగనాయక రిజర్వాయర్ కు 3300ల క్యూసెక్కుల నీటిని వదులగా,గురువారం నీటి నిల్వపెంచినట్లు అధికారులు తెలిపారు.

## బడిపిల్లలకు ఆరోగ్య పరీక్షలు

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాల లోని విద్యార్థులకు చందుర్థి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ



సందర్భంగా డాక్టర్ నిఖిల్ అసిస్టెంట్ ప్రొఫేసర్ పిల్లలకి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు ప్రతినిత్యం పరిశుభ్రతను పాటించాలని వాతావం ణ పరిస్థితులకు అనుగుణంగా జాగ్రత్తలు పాటించాలని జ్వరం జలుబు దగ్గు తలనొప్పి వంటి అనారోగ్య పరిస్తితులు వస్తే వెంటనే డాక్టర్లని సప్రదించి చికిత్స పొందాలని తరగతిలో ఒక్కరికి జ్వరం జలుబు చేస్తే మిగతా పిల్లలకు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గోర్లు పెరగకుండా వాటిలో మట్టి చేరకుండా చూసుకోవాలి ఆహారం భుజించేటపుడు చేతులని సబ్బుతో శుభ్రం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారులు డా.సంపత్ డా.అనిత ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి, యం ఎల్ ఎచ్ పి నవీన్ ఎ ఎన్ యం మమత ఆరోగ్య కార్యకర్తలు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

జగిత్యాల

శుక్రవారం 19 సెప్టెంబర్ 2025



# మహిళ ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్యం

### - ప్రతి మహిళ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి - ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే పూర్తి కుటుంబం ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటుందని, మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి ఆరోగ్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యానికి కాపాడుకోవా



లని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు."స్వస్థ నారి స్వశక్త్ పరివార్ అభియాన్" భాగంగా జగిత్యాల పట్టణంలోని ఖిలగడ్డ అర్బన్ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. మహిళలు కుటుంబ బాధ్యతలతో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తు న్నారని ప్రతి మహిళ తమ ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించాలని అన్నారు. ఈ కార్య క్రమంలో భాగంగా ఆరోగ్య ఉప కేంద్రాల్లో సైతం ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పురపాలిక చైర్ పర్సన్ అడువల జ్యోతి లక్ష్మణ్,జిల్లా ఉప



వైద్యాధికారి డా.శ్రీనివాస్, ప్రోగ్రామ్ అధికారి డా.ఆకుల శ్రీనివాస్, వైద్యాధికారి సంతోష్, మైనార్టీ నాయకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్‌పై జిల్లా సమాఖ్య సభ్యులకు అవగాహన

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని జగి త్యాల జిల్లా సమాఖ్య కార్యాలయం లో గురువారం సమావేశం నిర్వ హించడం జరిగింది. ఇట్టి సమా వేశంలో జిల్లా ఉప వైద్యాధికారి జైపాల్ రెడ్డి పాల్గొనడం జరిగింది.



కేంద్ర ప్రభుత్వం ద్వారా మహిళలకు ఈ 17వ తేది నుండి వచ్చే నెల రెండవ తేది వరకు గ్రామాల్లో పట్టణాల్లో "స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్"-"ఆరోగ్య మహిళ శక్తి వంతమైన కుటుంబం" అనే కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ఇది ప్రత్యేకంగా మహిళల ఆరోగ్య సమస్యల పట్ల ఎలాంటి జాగ్ర త్తలు తీసుకోవాలి అన్నారు. ఆరోగ్య పరీక్షలు, పౌష్టికహారం తీసుకోవాలి అనే అంశాలు, ఇంకా పలు ఆరోగ్య సమస్యలకు సంబందించిన అంశా లను వైద్య సిబ్బంది పరిశీలించి, సలహాలు, సూచనలు, మందులు ఇవ్వడం జరుగుతుందని కాబట్టి మహిళలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని అన్నారు.జిల్లా ఎపిడి సునీత మాట్లాడుతు ఇందిరమ్మ చీరలు ఆయా గోదాం లకు రావడం జరుగుతుందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు వాటిని పంపిణి చేయాడినికి ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని, కొత్త సంఘా లు ఇంకా చేయని వారు అర్హులైన వారిని గురించి సంఘాలలో చేర్పిం చాలని, జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో క్యాంటిన్ నిర్వహించేలా చూడాలని, మండల, గ్రామ సమాఖ్యల సమా వేశాలు, పుస్తకాల నిర్వహణ, సెర్ప్ కార్యక్రమాలపై, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలపై చర్చించడం జరిగింది. ఇట్టి సమావేశంలో డి.పి.యం. రమేష్,స్వచ్ఛ భారత్ కో ఆర్డినేటర్ హరిణి జిల్లా ఎపియంలు వి.గంగా ధర్, యం.ఏ. హుస్సేన్, జిల్లా సమాఖ్య అధ్యక్షు రాలు సరోజన, కార్యదర్శి ఆమని, కోశా ధికారి హరిత, సిబ్బంది భాగ్య, కిరణ్, 18 మండలాల మండల సమాఖ్య అధ్యక్షురాళ్లు తదితరులు హాజరయ్యారు.

## ఆయిల్ బాల్స్‌తో దోమల నివారణ

**- వైద్యులు డాక్టర్ వొడ్నాల రజిత**

**సూర్య,రాయికల్**



వర్షాకాలం దృష్ట్యా మురికి గుంతల్లో, నీటి నిలువ ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెంది ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉన్న దృష్ట్యా ఆయిల్ బాల్స్‌తో దోమలను నివారించవచ్చని స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ వొడ్నాల రజిత అన్నారు.గురువారం రాయికల్ యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో పట్టణం లోని మాదిగ కుంట,వీరాపూర్,క్లబ్ రోడ్డులోని నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్‌బాల్స్ వదిలే కార్యక్రమాన్ని ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల మురుగు కాల్వలు, చెరు వులు,కుంటల్లో నీరు చేరిందని మురుగునీరు ఉండడం వల్ల దోమలు వాటి ని ఆవాసంగా మలచుకుని వ్యాప్తి చెందుతా యని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో వినియోగించని వస్తువులలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఆమె అన్నారు.దోమల వల్ల వ్యాధులు ప్రబలే అవ కాశం ఉన్న దృష్ట్యా ప్రత్యేకంగా ఊక, ఇంజన్ ఆయిల్‌తో ఆయిల్‌బాల్‌లు తయారు చేసి నిల్వ ఉన్న నీటిలో వదిలి వేయడం వల్ల లార్వా దశలోనే వాటి నుంచి వెలువడే నూనె నీటి ఉపరితలంపై ఒక పొరలా ఏర్పడి దోమ లార్వాలకు ఆక్సిజన్ అందకుండా చేస్తుందని అన్నారు. తద్వారా దోమలు పెరగడం ఆగిపోయి, డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాల వ్యాప్తిని నియంత్రించవచ్చు సూచించారు.ప్రజల ఆరోగ్యం కోసం దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ తయారుచేసి నీటి కుంటలో వదిలిన యువ చైతన్య యూత్ సభ్యులను వైద్యులు, అధికారులు, పట్టణ ప్రజలు అభినం దించారు.ఈ కార్యక్రమంలో యువ చైతన్య యూత్ సభ్యులు వాసం రవికాంత్, పుర్రె శ్రీధర్, మచ్చ శేఖర్, వాసం రాజేందర్, మోసరపు సంతోష్, రాంచంద్రం, కొండవత్తిని శ్రీధర్, తుంపేట రాజేష్, రాంబాబు, నాయిని మహేష్, రమణ, చిలివేరి దేవరాజం, కడార్ల శ్రీనివాస్, సామల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వరద కాలువలో వృద్ధురాలి మృతదేహం లభ్యం

**సూర్య మల్యాల**

మండలంలోని నూకపెల్లి వరద కాలువలో గురువారం వృద్ధురాలి మృత దేహం లభ్యమైనది. వరద కాలువల్లో కొట్టుకు వచ్చిన మృతదేహాన్ని చూసి స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీశారు. మృతదేహానికి సంబంధించిన వీడియోలు ఫోటోలు సోషల్ మీడియాలో చూసిన మృతు రాలి కొడుకు మోర్తాడ్‌కు చెందిన కాముని శ్రీనివాస్ స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాడు. తన తల్లి మతిస్థిమితం సరిగా లేక మంగళ



వారం తన ఇంటి నుండి ఎక్కడికో వెళ్లిపోయిం దని స్థానిక పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేస్ పెట్టి నట్లు తెలిపాడు. తన గురించి వెతుకుతుండగా బుధవారం నూకపల్లి గ్రామ శివారులో వరద కాలువలో లభించిన వృద్ధురాలి మృతదేహం తన తల్లిగా నిర్ధారించుకున్నాడు. ఇట్టి విష యంపై మృతురాలు కొడుకు కాముని శ్రీని వాస్ దరఖాస్తు ఇవ్వగా అట్టి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరి గిందని మల్యాల ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

## టీబీ ఛాంపియన్ శిక్షణ

**సూర్య మెట్‌పల్లి**



పట్టణంలోని మున్సిపల్ కార్యా లయంలో గురు వారం మండల వైద్యాధికారి డాక్టర్ అంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో టీబీ చాంపియన్ శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ అంజిత్ రెడ్డి శిక్షణ అన్ని గ్రామాలలో టీబీ వ్యాధిగ్రస్తులు తీసుకోవలసిన జాగ్రత్తలు, టీబీ వ్యాధి లక్షణాలు, తీసుకోవల సిన పౌష్టిక ఆహారం, టీబీ నిర్ధారణ కోసం చేసుకోవాల్సిన టెస్టు వాడవల సిన మందుల గురించి వివరించారు. టీబీ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిబి లీడ్ రవి, టిబి ట్రీట్మెంట్ సూపర్వైజర్ ఆంజనేయులు, సిహెచ్‌ఓ సుల్తానా, సూపర్వైజర్ అచ్యుత్ రావు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పోషణ్ పక్వాడ్ కార్యక్రమం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల అర్బన్ అంగన్వాడీ టీచర్లకు పోషణ్ పక్వాడ్ శిక్షణ కార్యక్రమం మహిళా శిషు సంక్షేమ శాఖ అధికారులు ఘనంగా నిర్వహించారు.జిల్లా మహిళా, శిషు సంక్షేమ శాఖ అధికారి ఆదేశాల మేరకు జగిత్యాల సిడిపిఓ మమతా గురువారం జగి త్యాల అర్బన్ అంగన్వాడీ టీచర్లకు పోషణ్-పడాయి కార్యక్రమం గురించి అవగాహన శిక్షణ ఇచ్చారు.మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.మొదటి రోజు ఫ్రీ స్కూల్ మెటీరి యల్ తయారు చేయడంతో పాటు అందుకు తగిన విధంగా శిక్షణ ఇచ్చా రు. రెండవ రోజు పోషణ్, మూడవ రోజు పోషణ్-పడాయి గూర్చి ట్రైనింగ్ ఇచ్చారు.కార్యక్రమంలో సూపర్ వైజర్లు కవితారాణి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్లకుశిక్షణ కార్యక్రమం

**సూర్య మాల్యాల**

మండలం మానాలగ్రామంలోని రైతు ఐక్యవేదిక భవనంలో మల్యాల ప్రాజెక్టు పరిధిలోని మల్యాల పెగ డపల్లి మండ లాలకు చెందిన అంగన్వాడీ టీచర్లకు పోషన్ మాసం కార్యక్రమాన్ని గురు వారం శిశు సంక్షేమ శాఖ జిల్లా అధి కారి నరేష్ సిడిపిఓ వీరలక్ష్మి ప్రారంభిం



చారు. అంగన్వాడి టీచర్లకు శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోషణ మాసం కార్య క్రమాన్ని అంగన్‌వాడీ సేవల గురించి అలాగే పిల్లలకి పోషక చదవడంపై ఐదు రకాల పద్ధతులను వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పవిత్ర, శారద, మహే శ్వరి, సుభద్ర, Icps సురేష్, అంగ న్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన అల్లీపూర్ విద్యార్థి

**సూర్య,రాయికల్**

మండలం లోని అల్లిపూర్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సి.హెచ్.మనోజ్ అనే విద్యార్థి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పి.డి. కృష్ణ ప్రసాద్ తెలిపారు.ఇటీవల జగిత్యాల జిల్లాలోని వివేకానంద మినీ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి ఈ నెల 25వ తేదీ నుంచి 28వరకు నిజామాబాద్



జిల్లా లో జరిగే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో మనోజ్ పాల్గొనుచున్నట్లు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పోరండ్ల కిరణ్,పిడి క్రిష్ణ ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థి నీ పాఠశాల ఉపాధ్యా యులు, గ్రామపెద్దలు అభినందించారు.



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

పెద్దపల్లి

శుక్రవారం 19 సెప్టెంబర్ 2025 5


### సింగరేణిలో త్వరలో సుమారు 150 మంది

# ఈపీ ఆపరేటర్లకు పదోన్నతులు

- ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి, ఎక్స్ కవేషన్ కేటగిరీ-బి పదోన్నతులు
- ఖాళీలతో నిమిత్తం లేకుండా ఈ ఒక్కసారి ప్రమోషన్లు
- సీఎండీ నేనావత్ బలరాం నాయక్ ఆదేశంపై ఉత్తర్వులు జారీ



**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో పనిచేస్తున్న అర్హత గల ఈపీ ఆపరేటర్లకు ఎక్స్ కవేషన్ కేటగిరీ-డి నుండి ఎక్స్ కవేషన్ కేటగిరీ-సికి, ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి నుండి ఎక్స్ కవేషన్ కేటగిరీ-బికి త్వరలో పదోన్నతులు లభించనున్నాయి. వీటివ లన సింగరేణి వ్యాప్తంగా సుమారు 150 మంది ఆపరేటర్లు ఈ ప్రమోషన్లు పొందనున్నారు. ఎక్స్ కవేషన్ కేటగిరీ-డిలో రెండు సంవత్సరాలు పూర్తి చేసిన ఆపరేటర్లకు ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి ప్రమోషన్ ఇవ్వడానికి అలాగే ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి లో మూడు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన ఆపరేటర్లకు ఎక్స్ కవేషన్ కేటగిరీ-బి కి పదోన్నతులను ఇవ్వటానికి యాజమాన్యం అంగీకరించింది. ఖాళీలతో సంబంధం లేకుండా ఈ ప్రమోషన్లు ఈ ఒక్కసారి మాత్రమే కల్పించా లని నిర్ణయించారు. ఈ మేరకు సంస్థ సీఎండీ నేనావత్ బలరాం నాయక్ ఆదేశాల మేరకు గురువారం ఉత్తర్వులు విడుదల చేశారు. ఇటీవల జరిగిన 38వ సీఎండీ స్థాయి మరియు 50వ డైరెక్టర్ (పా) స్థాయి నిర్మాణాత్మక సమావేశంలో గుర్తింపు కార్మిక సంఘం ఇచ్చిన ప్రతిపాదనపై సుదీర్ఘంగా చర్చించి సానుకూల నిర్ణయం తీసు కున్నారు. గతంలో ఈపీ ఆపరేటర్లు ఎక్స్ కవేషన్ కేటగిరీ-డి లో 2 సంవత్సరాలు పనిచేసిన తర్వా త ప్రాక్టికల్ పరీక్ష మరియు అసెస్మెంట్ నివేది కలో అర్హత సాధించినట్లయితే వారికి ఎక్స్ కవే షన్ కేటగిరీ-డి నుండి ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి కి ఖాళీలను బట్టి ప్రమోషన్లను కల్పిస్తుండేవా రు. అలాగే ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి లో 3 సంవత్సరాలు పనిచేసి ప్రాక్టికల్ పరీక్ష మరియు అసెస్మెంట్ నివేదికలో అర్హత సాధించినట్లయితే వారికి ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి నుండి ఎక్స్ కవేషన్ కేటగిరీ-బి కు ఖాళీలు ఏర్పడినప్పుడు పదోన్నతులను కల్పించేవారు. ఈ అంశంపై యాజమాన్యం స్పందించి ఒక అధ్యయన కమి టీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ వారు ఈ అంశంపై చర్చించి ఒక నివేదికను సమర్పించా రు. ఈ నివేదిక పరిశీలించిన అనంతరం సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ నూనావత్ బలరామ్ నాయక్ ఈ ఒక్క సారికి ఖాళీలతో సంబంధం లేకుండా కంపెనీ నియమ నిబంధనలను అనుసరించి ప్రమోషన్లు ఇవ్వడా నికి అంగీకరించడం జరిగింది. దీని ప్రకారం మార్చి 2025 లేదా సెప్టెంబర్ 2025 నాటికి ఈపీ ఆపరేటర్ ఎక్స్ కవేషన్ కేటగిరీ-డిలో 2 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఈపీ ఆపరేట ర్లు అందరికీ ఈపీ ఆపరేటర్ ఎక్స్ కవేషన్ కేట గిరీ-సి ప్రమోషన్ ఇవ్వనున్నారు. ఈపీ ఆపరేటర్ ఎక్స్ కవేషన్ కేటగిరీ-సిలో 3 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఈపీ ఆపరేటర్లందరికీ ఈపీ ఆపరేటర్ ఎక్స్ కవేషన్ కేటగిరీ-బిగా పదోన్నతి కల్పించనున్నారు. అయితే వీరు ప్రాక్టికల్ పరీక్ష, అసెస్మెంట్ నివేదికలో అర్హత సాధించ వలసి ఉంటుంది. ఈ నిర్ణయం వల్ల సింగరేణి మొత్తం మీద సుమారు 150 మంది ఈపీ ఆపరేటర్ లకు ప్రమోషన్లు లభించనున్నాయి.

## వానరాలన్నీ... పొలాలకు ఆవల...

**సూర్య,మంథని రూరల్**



పంట చేలకు వానరాల బెడద నానాటికీ ఎక్కువ అవుతోంది. ఈ నేపథ్యంలో కోతులు వరి పైరును తొక్కి నాశనం చేయకుండా, మంథ ని మండలం గోపాల్పూర్ శివారు పరిసర ప్రాంతంలోని ఓ రైతు వల లను రక్షణగా ఏర్పాటు చేసుకున్నాడు. పొలం గట్ల వెంట వలలను వరి పంట చుట్టూ నిర్మించుకున్నారు ఈ ప్రయత్నంతో పైరుకు రక్షణ ఉంటోం దని తెలిపారు.

## గాయత్రి విద్యార్థులకు బంగారు పతకాలు

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండి యా జోనల్ స్థాయి అథ్లెటిక్స్ పోటీ లలో పట్టణంలోని గాయత్రి విద్యా నికేతన్‌కు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబర్చి బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు. 1500 మీటర్లలో కె. శ్రీనాథ్ బంగారు పతకం, బి అక్షిత 400 మీటర్లు బంగారు పతకం, ఎం లోహిక ఎనిమిది వందల మీటర్లలో కాంస్య పథకం, ఎస్.వరసిద్ధు డిస్కస్ త్రో, షార్ట్ లో కాంస్య పతకాలు సాధించి ప్రతిభ చాటారు. ఈ సంద ర్భంగా ఎంఈఓ సురేందర్ గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధా నం చేసి అభినందించారు. తమ విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థులకు చదువుతోపాటు, క్రీడలలో రాణించేలా ప్రోత్సహిస్తున్నట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రజనీదేవి, ప్రిన్సిపాల్ విజయ్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎ.అజయ్ కుమార్, బి.మంజుల పాల్గొన్నారు.

# భావి తరాలకు స్ఫూర్తినిచ్చేది ఉపాధ్యాయులే

**సూర్య, మంథని**

తమ బోధనా, జ్ఞానం ద్వారా గణనీయమైన ప్రభావాన్ని చూపి భావి తరాలకు స్ఫూర్తినిచ్చేది ఉపాధ్యాయులేనని మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ వర్గాన్ని ప్రోత్సహిస్తూ తెలంగాణా ప్రజా ప్రభుత్వం ఆదే శాల మేరకు మంథని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మండల విద్యాధికారి దాసరి లక్ష్మి ఆధ్వర్యంలో రాష్ట్ర, మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు సాధించిన పలు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీని వాస్, ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న హాజరై ఉత్తమ ఉపాధ్యాయులకు మేమెంటో, జ్ఞాపికలు, ప్రశంశా పత్రాలు అందించి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, పాఠశాలల్లో అధునాతన బోధనా పద్ధతులు అవలంబించి



ఉత్తమ ఉపద్యాయులుగా అవార్డు సాధించటం అభినందనియమని అన్నారు. మండల విద్యాధి కారి దాసరి లక్ష్మి మాట్లాడుతూ, ఉపాధ్యాయులంతా పాఠశాల స్థాయిలో చేస్తున్న కృషి ఫలితంగా జిల్లా విద్యారంగం లో మంథని మండలం ముం దుకెళుతుందని వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న గిట్ల భరత్ రెడ్డి తో పాటు ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు సాధించిన బహుత్ కిషోర్(పిఎస్ తెనుగుగూడెం), ఈర్ల రమేష్ (పిఎస్ అడవిసోమన్ పల్లి), మద్ది రాము (స్వర్ణ పల్లి), ధనశ్రీ(వెంకటాపూర్), నారమల్ల లక్ష్మణ్(జెబిఎస్), బోగే చంద్రశేఖర్ (గుంజప డుగు), ఈ. సురేష్(మల్లేపల్లి), శిరీష(ఉప్పట్ల), పద్మ (కుచిరాజ్ పల్లి), మాతంగి శ్రీదేవి(జెహెచ్ సి మంథని), వామనమూర్తి(యుపిఎస్ చిల్లపల్లి), కిన్నెర శ్రీనివాస్(జడ్పిహెచ్ఎస్ బాలుర), సిఆర్పి స్వప్నలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కుమారస్వామి,ఎంపిఓ అనిల్ రెడ్డి, టీజీఈఆర్సి సలహాదారు శశిభూషణ్ కాచే, ఆర్థిక మెంబర్ మంథని సురేష్, కాంప్లెక్స్ హెచ్ఎంలు ఈదులపల్లి నరసింహారావు, డాక్టర్ జె.సురేష్ కుమార్, మోసం శ్రీనివాస్, ఉపాధ్యాయులు బోనాల రవీందర్, సిఆర్పి మల్లన్న,ఎర్రం శ్రీనివాస్, ఉపాధ్యాయ సంఘం నాయకులు, పలు ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## 21న సీనియర్ ఎమ్మార్పీఎస్ సమావేశం

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**



ఈనెల 21న ఆది వారం మధ్యా హ్నం 12 గంటల కు పెద్దపల్లి ఎన్ఎస్ పంక్షన్ హాల్లో సీనియర్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించనున్నట్లు రాష్ట్ర నాయకులు గొర్రె రాజయ్య, తోకల మల్లేష్, దాసరి ఎల్లయ్య, మాతం గి గీత తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో గురువారం విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు ఎస్సీ వర్గీకరణ కోసం సాగిన ఉద్య మ ఫలితంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఎబిసిడి వర్గీకరణకు ఆమోదం తెలపడం, అమలుకు చర్యలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశానికి దేవని సతీష్ మాదిగ, అల్లారం రత్నం హాజరవుతున్నట్లు చెప్పారు. ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో వివిధ రంగాల్లోని మాదిగ జాతి మేధావులు, సంఘాల నాయకులు, మాదిగలు పెద్ద సంఖ్యలో తరలిరావా లని పిలుపునిచ్చారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య, ముత్తారం**



మృతుల కుటుం బాలను పరామ ర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్. ముత్తారం మండలం లక్కారం గ్రామంలో ఇటీవల మరణించిన వారి కుటుంబలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. గ్రామానికి చెందిన నాయిని పద్మజ దేవి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. దండేవేన వెంకటి మృతిచెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి మృతుల ఫోటోలకు పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతి పెద్ది కిషన్ రెడ్డి, మాజీ ఎంపీపీలు అత్తె చంద్రమౌళి, జక్కుల ముత్తయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు మాదాసి రమేష్, నాయకులు బర్ల కుమార్, రాజిరెడ్డి, సంపత్, ఉపేందర్, శంకర్, ప్రసాద్, సదానందం, రాజగట్టు, ఓదెలు, రవి, దామోదర్ తదిత రులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి ఆటల పోటీలకు ఎంపికైన విద్యార్థులు

- విద్యార్థులను అభినందించిన ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి

**సూర్య, ముత్తారం**



జిల్లాస్థాయి ఆటల పోటీలకు ఎంపికైన విద్యార్థులు. ముత్తారం మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి ఎస్.జి.ఎఫ్. అండర్ 17 వాలీబాల్ బాలికల విభాగంలో జ్యోతిక, శృతి, బాలుర విభాగంలో సిహెచ్ వినోద్. అండర్ 14 వాలీబాల్ బాలుర విభాగంలో ఇంద్రజిత్. అండర్ 14 కబడ్డీ ఆర్. సాయి రిత్విక్. అండర్ 14 వాలీబాల్ కె శ్రీజ, ఎం కీర్తన, ఏ సహస్ర. విద్యార్థులు ఎంపిక అవడంతో ప్రధానోపాధ్యా యురాలు పద్మావతి, పిడి వెంకటేష్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు.

## బొడ్డెమ్మ సంబరం-గ్రామాలల్లో కోలహలం

**సూర్య, మంథని రూరల్**



ప్రకృతిని ఆరాధించే బొడ్డెమ్మ పండు గతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని కాలనీల్లో కోలాహలం మొదలైంది. తెలంగాణ సంస్కృతి,సంప్రదాయంలో ఒకటైన ఈ పండుగను పుట్టమన్నుతో చెక్కపీటపై పసుపు,కుంకుమతో బొడ్డెమ్మను తయారు చేసి తీరొక్క పూలతో అలంకరిస్తారు.వరుణుడు శాంతించి పంటలు దండిగా పండాలని మహిళ లు, చదువుతోపాటు చక్కటి వరుడు లభించాలని కన్యలు బొడ్డెమ్మను ఆడటం ప్రసిద్ధి.అందులో భాగంగా మంథని మండలంలోని చిన్నఓదాల, గోపాల్పూర్,బట్టుపల్లి,ధర్మారం,బిట్టుపల్లి,ఎక్లాస్ పూర్ గ్రామాల్లో సాయంత్రం వేళలో బొడ్డెమ్మ బొడ్డెమ్మ బిడ్డాలెందరే అంటూ పాటలతో సందడి షురువైం ది. పితృ అమావాస్య వరకు ప్రతి రోజు సాయంత్రం పండుగను ఆడి ఒక రోజు ముందు బొడ్డెమ్మను లాంఛనంగా నిమజ్జనం చేస్తారు.

# సుడా అభివృద్ధి పనులు, ఇతర కార్యకలాపాలపై సమీక్ష

- పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశం
- సుందరీకరణ పనులు ఇతర అత్యవసర పనులు చేపట్టాలని నిర్ణయం
- నూతన లేఅవుట్లకు ప్రతిపాదనలు
- సమీక్ష సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ ప్రఫుల్ దేశాయ్

**సూర్య కరీంనగర్**

శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్య కలాపాలపై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,సుడా వైస్ చైర్మన్,మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ సమీక్ష నిర్వహించారు.సుడా కార్యాలయంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేం దర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు.ముఖ్యంగా కరీం నగర్ నియోజకవర్గంతో పాటు చొప్పదండి, మానకొండూర్ నియోజకవర్గాలలో పలు అభివృ ద్ధి పనులకు నిధుల కేటాయింపు నగరంలో మిగి లిపోయిన పలు కూడళ్ల సుందరీకరణ సుడా పరిధిలో చేపట్టబోయే నూతన లేఅవుట్లు తదితర అంశాలపై చర్చించినట్లు నరేందర్ రెడ్డి తెలి పారు.సుడా కమర్షియల్ బిల్డింగ్, ఐడీఎస్ఎంటి



పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికా రులను ఆదేశించారు.సుడా పరిధిలో నూతన లేఅవుట్లు ఏర్పాటు చేయాలని అందుకు గతంలో గుర్తించిన ప్రాంతాలపై రెవెన్యూ, ల్యాండ్ సర్వే మరియు సంబంధిత అధికారులతో కలెక్టర్ ఆధ్వ ర్యంలో కమిటీ ఏర్పాటు చేసి నివేదిక తయారు చేసి లేఅవుట్లు చేయాలని నిర్ణయించినట్లు నరేం దర్ రెడ్డి పేర్కొన్నారు.వన్ టౌన్ పోలీస్టేషన్ ఎదురుగా చొక్కారావు ఐల్యాండ్ పక్కన ఉన్న ఐల్యాండ్ సుందరీకరణ చేయాలని నగరలోని ప్రధాన రోడ్లలో గల నాలాల బ్రిడ్జిలపై ఇరువైపు లా హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో బ్రిడ్జి మాదిరిగా ప్లాంట్స్ తో సుందరీకరణ చేయాలని నిర్ణయిం చామని నరేందర్ రెడ్డి తెలిపారు.చొప్పదండి నియోజక వర్గంలోని కొక్కెరకుంట కోనాయపల్లి రోడ్డుకు నిధులు కేటాయించడం జరిగిందని ఇంకా పలు అభివృద్ధి పనులు,సుడాకు అభివృద్ధి చార్జీలు కట్టని పెట్రోల్ బంకులకు నోటీసులివ్వా లని కమర్షియల్గా నడుపుతూ సుడా అభివృద్ధి పన్నులు చెల్లించని ఫామ్లకు కూడా నోటీసులి వ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు నరేందర్ రెడ్డి తెలిపారు.ఈ సమావేశంలో సీపీవో ఆంజనేయు లు,ఎస్ఈ రాజ్ కుమార్,ఈఈ రొడ్డ యాదగిరి, డిఈఈ రాజేంద్ర ప్రసాద్,టీపీవో శ్రీధర్ ప్రసాద్, టీపీఎస్ సంధ్య, అజ్మల్ పాల్గొన్నారు.

## భారీ స్కాలర్షిప్లతో అల్ఫోర్స్ ATTEMPT-2025 స్కాలర్షిప్ పరీక్షలు

**సూర్య కరీంనగర్**




తెలంగాణ రాష్ట్ర విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికై అల్ఫోర్స్ విద్యాసంస్థ ల ఆధ్వర్యంలో ఈ నెల 22 నుండి 25వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ATTEMPT-2025 స్కాలర్షిప్ పరీక్షలు నిర్వహించనున్నట్లు సంస్థ అధినేత డా.వి.నరేందర్ రెడ్డి వావిలాలపల్లిలోని కేంద్ర కార్యాలయంలో గోడప్రతిని ఆవిష్కరించిన సంద ర్భంగా ప్రకటించారు. పదోతరగతి అభ్యసిస్తున్న CBSE, స్టేట్ విద్యార్థు లకు ఈ పరీక్షలు నిర్వహించబడతాయి. MPC అభ్యర్థులకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ మరియు BiPC అభ్యర్థులకు బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ నుండి ప్రశ్నలు ఉంటాయి. మొత్తం 120 మార్కుల పరీక్షలో సరైన జవా బుకు 4 మార్కులు, తప్పు జవాబుకు-1 మార్కు కట్ చేయబడుతుంది. ఈ పరీక్షల ద్వారా రూ.54,44,444/- విలువైన స్కాలర్షిప్లను ప్రతిభావంతు లైన విద్యార్థులకు అందజేయనున్నారు. పరీక్షలు ప్రతిరోజు ఉదయం 10 నుండి 11 గంటల వరకు, 11 నుండి 12 గంటల వరకు రెండు సెషన్లలో జరుగుతాయి. ఆసక్తిగల విద్యార్థులు రాష్ట్రంలోని అల్ఫోర్స్ విద్యాసంస్థలను సందర్శించి హాజరుకావచ్చని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 91335 37444 / 9160294441 / 9246934456 / 9246934441 నంబర్లను సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు.

## మోడీ ప్రభుత్వ సారధ్యమే దేశానికి శ్రీరామరక్ష

- బిజెపి అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర

**సూర్య తిమ్మాపూర్**



భారతదేశానికి మోడీ ప్రభుత్వ సారధ్యమే శ్రీ రామ రక్ష లాంటిదని కరీంనగర్ జిల్లా బిజెపి అధికార ప్రతినిధి, సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర,బిజెపి తిమ్మాపూర్ మండలసేవ పక్వాడ అభియాన్ తిమ్మా పూర్ మండల కన్వీనర్,కో కన్వీనర్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,ఎర్రోజు లక్ష్మణ్ అన్నారు. సేవా పక్వాడ ప్రోగ్రాంలో భాగంగా గురువారం రోజున అలుగు నూరు పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ, శ్రీ రామ సాయి దేవాలయంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సంద ర్భంగా తిమ్మాపూర్ మండల బిజెపి నేతలు దేవాలయ ప్రాంగణాన్ని శుభ్ర పరిచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బొంతల కళ్యాణ్ చంద్ర, కొయ్యడ శ్రీనివాస్, ఎర్రోజు లక్ష్మణ్లు మాట్లాడుతూ సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టాలని పార్టీ పిలుపునిచ్చిన నేప థ్యంలో ఇక్కడి దేవాలయ ప్రాంగణాన్ని శుభ్రపరచడం జరిగిందని తెలి పారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బోనాల మోహన్,కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎరుకల సంఘం నాయకులు

**సూర్య - మానకొండూర్**



మండల కేంద్రానికి చెందిన కుర్ర పోచమ్మ ఇటీవల మృతి చెందింది కాగా గురువారం మృతురాలి కుటుంబ సభ్యులను తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం సభ్యు లు పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మండల అధ్యక్షులు బండి సమ్మయ్య ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజే శారు.ఈ పరామర్శలో జిల్లా అధ్యక్షులు కుతాడి శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేవెల్లి రాజలింగం,జిల్లా కోశాధికారి మానుపాటి మల్లేశం, మాన కొండూరు మండల ప్రధాన కార్యదర్శి మొగిలి శ్రీనివాస్, మండల నాయ కులు మొగిలి సంపత్ తదితరులు ఉన్నారు.

## వల్భాపూర్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం

**సూర్య, వీణవంక**



భారతీయ జనతా పార్టీ వీణవంక మండ ల శాఖ అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో సేవా పక్షం అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం వల్భాపూర్ బతుకమ్మ ఘాట్ దగ్గర స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ 2014 అక్టోబర్ 2న మహా త్మాగాంధీ కలలుగన్న పరిశుభ్ర భారతావనిని సాధించడమే లక్ష్యంగా దేశ వ్యాప్తంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని గాంధీ జయంతి సందర్భంగా ప్రారంభించి, స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమానికి పిలుపునిచ్చారన్నారు. ప్రతి పల్లెలో స్వచ్ఛతకు మారుపేరుగా మరుగుదొడ్డి నిర్మాణం చేపట్టారని, ప్రతి ఆడపడుచు గౌరవం పెంచే విధంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమం దేశంలో చేపట్టారని తెలిపారు. వల్భాపూర్ గ్రామానికి అంగన్ వాడి కేంద్రం స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణంకు కేంద్ర నిధులతో 14 లక్షలు మంజూరు చేశారని,కావున పల్లెలు బాగుండాలంటే స్థానిక సంస్థల్లో బిజెపికే పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహా రాజు, కన్వీనర్ ముత్యాల రవీందర్, కో కన్వీనర్ దాసరి భాస్కర్, కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, మారుముల్ల కొమురయ్య, అడిచర్ల రాజు, రాయమల్లు,ఉడుత కుమార్, కొండల్ రెడ్డి, స్వామి, బూత్ అధ్యక్షులు మహేష్, సత్యనారాయణ, సదానం దం, జీడి రాజు, మహేందర్, సాగర్, రమణ, వెంకటేష్ పాల్గొన్నారు.

## ఎంఈఓ రంగనాథ శర్మకు ఘనంగా సన్మానం

- సన్మానం చేసిన "అక్షర" కరస్పాండెంట్ మినుకుల మునిందర్

**సూర్య రామడుగు**



రామడుగు మండల విద్యాశాఖ అధికారిగా ఇటీవల రంగనాథ శర్మ పదవీ బాధ్యతలు చేపట్టారు. కాగా గురువారం రామడుగు మండల కేంద్రంలోని ఎంఆర్సి భవనంలో గుండిగోపాలరావుపేటలోని అక్షర పాఠశాల కరస్పాండెంట్ మినుకుల మునిందర్ ఎంఈఓ రంగనాథ శర్మను కలిసి పూల బొకేను అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ పట్టణం జ్యోతి నగర్లో బిజెపి పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి ఆధ్వ ర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నాయ కులతో కలిసి నిర్వహించారు. అనంతరం రోడ్లపై ఉన్న చెత్తను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా జాడి బాల్ రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ మొదటిసారిగా ప్రధాని పదవి చేపట్టిన తర్వాత గాంధీ పుట్టిన రోజు అక్టోబర్ 2న గుజరాత్లో నది వద్ద స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ కార్యక్రమాన్ని దేశమంతా విస్తరింపజేసి రోడ్ల పైన చెత్త పట్టణా ల్లో గ్రామాల్లో ట్రాక్టర్స్, కుండీలను బండ్లను ఏర్పాటు ద్వారా ఎప్పటికప్పుడు చెత్తను తరలించి శుభ్రంగా ఉండే విధంగా చేసిన ఘనత నరేంద్ర మోడీ దని అన్నారు.భారత ప్రజల సేవ కోసం నిరంతరం కష్టపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవ పక్షం కన్వీనర్ నరహరి లక్ష్మారెడ్డి కో కన్వీనర్ వంగల రవితిరుమల్ రెడ్డి రాగి సత్యనారాయణశక్తి కేంద్రం ఇంచా ర్జిలు ఎన్నం ప్రకాష్ శానకొండ వాసు బూత్ అధ్యక్షులు బండ రాకేష్ మాధవరెడ్డి కేశవరెడ్డిరమేష్ చంద్ర నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో మాతృభారతి సమావేశం

**సూర్య కరీంనగర్ టౌన్**



స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠ శాలలో మాతృమూ ర్తులచే ఏర్పాటు చేయబడిన మాతృ భారతి సమావేశం జరిగింది. దేశాభివృ ద్ధిలో భాగంగా మహిళలను సర్వతోముఖభివృద్ధి చేయడానికి పర్యావరణం పై, కుటుంబ విలువలు, కలిసి మెలిసి పని చేయడం పౌరుల యొక్క విధులను ఆచరించే విధంగా మాతృ మండలి ఏర్పాట్లో భాగంగా మాతృ భారతి కమిటీని మాతృ మూర్తులచే ఏర్పాటు చేయడం కొరకు శ్రీ సరస్వతీ శిశు మందిర్ కరినగర్లో మహిళల సమావేశం జరిగింది. ఇందులో 43 మంది మహిళలు పాల్గొన్నారు. సమాజంలో మార్పు కోసం మేమంతా ప్రయత్నిస్తామన్నారు. ఇందులో కరినగర్ విభాగ్ మాతృ భారతి సంయోజ కులు సాంబ శివరావు, విభాగ్ కార్యదర్శి మేచినేని దేవేందర్ రావు, కాటం రవీందర్,పాల్గొని మార్గదర్శం చేశారని ప్రధానాచార్యులు సముద్రాల రాజ మౌళి తెలిపారు.ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు గాను ఇంజ నీర్ కోల అన్నారెడ్డి, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారా యణ, రాపర్తి శ్రీనివాస్, గట్టు శ్రీనివాస్, కొత్తూరి ముకుందం, గోలి పూర్ణ చందర్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, నడిపెల్లి దీన్ దయా ల్ రావు, అప్పిడి వకులాదేవి,తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## గోల్డ్ మెడల్స్ సాధించిన గురుకుల సైనిక్ స్కూల్ విద్యార్థులు

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండలం రుక్మాపూర్ గురుకుల సైనిక్ స్కూల్ విద్యార్థి డి. వర్షిత్ ఎస్ జి ఎఫ్ అండర్-17 బాక్సింగ్లో పోటీల్లో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ జి.కాళహస్తి తెలిపారు. అలాగె బాక్సింగ్ అండర్-19 పోటీల్లో విజయకుమార్,నరేశ్, సంజీవ్,



సౌరూప్ 12వ గ్రేడ్ కాడె ట్స్ జిల్లా స్థాయిలో బంగా రు పతకాలు గెలుచుకొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన కేడేట్స్ను, బాక్సిం గ్ కోచ్ శ్రీకాంత్ను, సుమ న్ పిఈటీని,ఆర్మీ సిబ్బందిని,ప్రిన్సిపాల్,వైస్ ప్రిన్సిపాల్స్, శ్రీనివాస్, ప్రమోద్ రాజు,అధ్యాపకులు,ఉపాధ్యాయులు,సిబ్బంది అభినందించారు.

# సైగల భాష అందరూ నేర్చుకోవాలి

## - ప్రపంచమంతా ఒకే సైన్ లాంగ్వేజ్ ఉండాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సైగల భాష అందరూ నేర్చుకోవాలని, ప్రపంచ మంతా యూనివర్సల్‌గా ఒకే సైన్ లాంగ్వేజ్ ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.అంతర్జాతీయ సైన్ లాంగ్వేజి వారోత్సవాలు ఈనెల 22 నుండి 28 వరకు నిర్వహించనున్నారు. విద్యానగర్లోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో ముందస్తు అంతర్జాతీయ సైన్ లాంగ్వేజి దినోత్సవం గురువారం జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ భాషలు లేని కాలంలో సైగల ద్వారానే కమ్యూనికేషన్ ఉండేదని తెలిపారు. అందువల్ల సైన్ లాంగ్వేజిని చిన్నచూపు చూడొద్దని అన్నారు.



ప్రపంచమంతా ఒకే సైన్ లాంగ్వేజి ఉండడం ద్వారా అంతర్జాతీయంగా దివ్యాంగులకు ఎంతో మేలు జరుగుతుందని సూచించారు. దివ్యాంగుల భావాలను అర్థం చేసుకొని వారితో మెరుగైన కమ్యూనికేషన్ ఉండాలనే ఉద్దేశంతో జిల్లాలో అక్షయ్ ఆకృతి ఫౌండేషన్ ద్వారా అధికారులకు, ఉత్సాహం ఉన్నవారికి సైన్ లాంగ్వేజి నేర్పిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ భాష నేర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు తమ సర్వీసులో ఒక సారైనా అంధుల, బధిరుల పాఠశాలల్లో విధులు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ బధిరుల పాఠశాలలో విద్యార్థులకు ఇదివరకే టైలరింగ్, రైటింగ్ వంటి స్కిల్స్‌లో శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్, డ్రాయింగ్, మొబైల్ రిపేరింగ్ వంటి రంగాల్లో కూడా వీరికి శిక్షణ ఇవ్వనున్నామని పేర్కొన్నారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే.వెంకటేష్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి అనేక చట్టాలు ఉన్నా యని తెలిపారు. చట్టం ప్రకారం దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి వంటివి అందజేయాలని తెలిపారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కచ్చితంగా అమలుపరచాలని అన్నారు. దివ్యాంగుల చట్టాలను వారికి వివరించేందుకు ఉపాధ్యాయులు, అధికారులు ఈ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కరీంనగర్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఇండియన్ సైన్ లాంగ్వేజ్ నేర్చుకోవడంతోపాటు అధికారులకు నేర్పించడం మంచి విషయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఐ.ఈ.పి.ఐ.డి బాధ్యులు డాక్టర్ హిమాన్షు, ప్రియాంక, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జిసిడిఓ కృపారాణి, తహసిల్దార్ నరేందర్, బధిరుల పాఠశాల ప్రిన్సిపాల్ కమల పాల్గొన్నారు.




# పని ప్రదేశాల్లో ఫిర్యాదుల కమిటీ తప్పనిసరి

## - లైంగిక వేధింపుల నివారణ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రభుత్వ, ప్రైవేటు, సంస్థలు కంపెనీలు, కార్యాలయాల్లో లైంగిక వేధింపుల నివారణకు అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేయడం తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టంపై జెడ్పీ సమావేశ మందిరంలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ సభ్యులకు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పది మంది కంటే ఎక్కువ కార్మికులు లేదా ఉద్యోగులు ఉన్న అన్ని సంస్థలు, కంపెనీలు కార్యాలయాల్లో అంతర్గత ఫిర్యాదుల కమిటీలు పూర్తి చేయాలన్నారు. కమిటీ సభ్యుల వివరాలు, ఫోన్ నెంబర్లు, లైంగిక వేధింపులపై ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్లు ప్రదర్శించాలని ఆదేశించారు.పది మంది కంటే తక్కువ కార్మికులు లేదా ఉద్యోగులు ఉంటే వారిని జిల్లా లేదా



మండల నోడల్ యూనిట్లో చేర్చాలన్నారు. ప్రైవేట్ సెక్టార్లకు సంబంధించి సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు అంతర్గత ఫిర్యాదుల కమిటీలను పర్యవేక్షించాలని ఆదేశించారు. వీటి పర్యవేక్షణకు ప్రతి మండలానికి ఒక నోడల్ అధికారిని నియమించాలని అన్నారు. లైంగిక వేధింపులకు గురైన బాధితురాలు తప్పనిసరిగా తమ సంస్థ లేదా కార్యాలయంలోని ఐసీసీలో ఫిర్యాదు చేయాలని, వివరాలు గోప్యంగా ఉంటాయని అన్నారు. అదే తరుణంలో మహిళలకు మేలు చేసే ఈ చట్టాన్ని దుర్వినియోగం చేయరాదని సూచించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ అంతర్గత ఫిర్యాదుల కమిటీ జిల్లా స్థాయి కమిటీకి అనుబంధంగా ఉంటుందని తెలిపారు. ఐసీసీలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా కమిటీకి తీసుకురావచ్చని సూచించారు. వేధింపులకు గురైన మహిళ 90 రోజుల్లోగా తన ఫిర్యాదును సమర్పించాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే వెంకటేష్ మాట్లాడుతూ అంతర్గత ఫిర్యాదుల కమిటీ, జిల్లా స్థాయి ఫిర్యాదుల కమిటీ విధులు, బాధ్యతలను వివరించారు. మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టంలోని పూర్తి అంశాలపై కార్యక్రమా నికి హాజరైన అంతర్గత ఫిర్యాదుల కమిటీ సభ్యులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ స్వరూపారాణి, సిడిపిఓ సబిత, లీడ్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు, అడిషనల్ డీఎంహెచ్వో సుధా, అడిషనల్ డిఆర్డీవో రవికుమార్, ట్రస్మా చైర్మన్ శేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో హిందీ దివస్

**సూర్య కరీంనగర్**

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి), కరీంనగర్‌లో హిందీ దివస్ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. వరలక్ష్మి అధ్యక్షత వహించారు.కార్యక్రమానికి రోహిత్ కుమార్ షా ముఖ్య అతిథిగా, సీనియర్ జర్నలిస్ట్ ఇమ్మాముద్దిన్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు ఈ సందర్భంగా ప్రసంగాలు, కవితలు, బుద్ధి కథలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. వరలక్ష్మి భాషల అభ్యాస ప్రాముఖ్యతను తెలియజేస్తూ, విద్యార్థులు ముఖ్యంగా హిందీ భాష నేర్చుకోవాలని ప్రోత్సహించారు. ముఖ్య అతిథి, టోలిక్ అధికారి రోహిత్ కుమార్ షా జాతీయ ఏకతను బలోపేతం చేయడంలో హిందీ భాష యొక్క పాత్రపై విస్తృతంగా మాట్లా డారు. ప్రత్యేక అతిథి ఇమ్మాముద్దిన్ విద్యార్థులను హిందీ భాష అభి వృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థుల కోసం వ్యాసరచన పోటీ, పోస్టర్ ప్రదర్శన పోటీలు నిర్వహించగా, విజేతలకు నెహ్రూ యువకేంద్రం సహకారంతో బహుమతులు, మోమెంటోలు పంపిణీ చేయబడ్డాయి.




## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్ర పటానికి పాలాభిషేకం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండలంలోని ఆర్నకొండ గ్రామం నుండి మల్యాల క్రాస్ రోడ్డు వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.50 కోట్లు నిధులను మంజూరు చేసినందుకుగాను చొప్పదండి శాసన సభ్యులు డా. మేడిపల్లి సత్యం చిత్ర పటానికి ఆర్నకొండ, రాగంపేట, రేవెల్లి, పెద్దకుర్మపల్లె గ్రామాల ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ గురువారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసారు.ఈ కార్యక్రమంలో నాలుగు గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



## ప్రతిభావంతులను ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే సత్యం

### - చేతిరాతలో జిల్లా ప్రథమ విజేతకు సన్మానం

**సూర్య కరీంనగర్**



జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రత్యేక చొరవతో నిర్వహించిన చేతిరాత పోటీలలో జిల్లా ప్రథమ విజేతగా నిలిచిన జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ చొప్పదండి విద్యార్థిని మెట్టుపల్లి సింధూను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం తన క్యాంపు కార్యాలయంలో శాలువాతో సన్మానించి అభినందించారు.రూ.2500 నగదును ప్రోత్సాహక బహుమతిగా అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చేతిరాతతో విద్యార్థులు తమ విధి రాతను మార్చుకోవచ్చని,విద్యార్థులు నిత్యం పుస్తకాలతో స్నేహం చేసి ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు. చదువుతోపాటు అంతర్గత ఆసక్తులను,నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జంగం శ్రీనివాస్,ఉపాధ్యాయులు భబిత, పల్లవి, తిరుపతి పాల్గొన్నారు.

## జోష్ నింపిన అల్ఫోర్స్ టైనీ టాట్స్ బతుకమ్మ సంబరాలు

**సూర్య కరీంనగర్**



వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో తెలంగాణ కళావైభవాన్ని ప్రతిబింబించేలా బతుకమ్మ ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి జ్యోతిప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక ప్రతీకగా సమాజంలో ఆనందాన్ని నింపుతుందని పేర్కొన్నారు. చిన్నారులు ఆడిన బతుకమ్మలు, రూపొందించిన వివిధ రూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## జాగృతి అబద్దాల పునాదులపై బతుకుతుంది

### - యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అజీమ్

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అజీమ్ మాట్లాడుతూ తెలంగాణ జాగృతి అబద్దాల పునాదులపై బతుకుతుందని తీవ్ర విమర్శలు గుప్పించారు. అధికారంలో ఉన్నప్పుడు విద్యార్థుల సమస్యలను విస్మరించిన కల్వకుంట్ల కవిత, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అపకీర్తి పరచేందుకు నాటకాలు వేస్తున్నారని అన్నారు. గతంలో గ్రూప్-1 పరీక్ష రద్దు సమయంలో ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థిపై స్పందించని కవితకు, నేడు ఉద్యమాల పేరుతో ముక్కోటి ముక్కలు చూపడం హాస్యాస్పదమని అజీమ్ ఎద్దేవా చేశారు.

## అన్న ప్రసాద వితరణ

**సూర్య కరీంనగర్ టౌన్**



లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన అధ్యక్షులు లయన్ ననువాల గిరిధర్ రావు, లయన్ లేడీ ననువాల హరిప్రియ పితృ దేవతల జ్ఞాపకార్థం కరీంనగర్ సివిల్ హాస్పిటల్ ఆవరణలో 200 మంది నిరుపేదలకు అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు లయన్ ననువాల గిరిధర్ రావు మాట్లాడుతూ మా క్లబ్ సభ్యుల పుట్టినరోజు, పెళ్లిరోజు, పెద్దల జ్ఞాపకార్థం పేదల కడుపు నింపే కార్యక్రమం ఆనవాయితీగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీల్స్ ఆన్ మీల్స్ కో ఆర్డినేటర్ లయన్ రావికంటి కృష్ణ కిషోర్, లయన్ రవీందర్ రెడ్డి, లయన్ పాశం నర్సింహా రెడ్డి కార్యదర్శి, లయన్ డా.కుంబోజు రమేష్ కోశాధికారి, లయన్ చిలుపూరి రాములు ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్, లయన్ బండారి గంగాధర్ థర్డ్ వైస్ ప్రెసిడెంట్, లయన్ గోనె చంద్రారెడ్డి డైరెక్టర్, రావికంటి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మ్యాథమెటిక్స్ అతిథి అధ్యాపక పోస్టు ఖాళీగా ఉందని, అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.ఇందిరా దేవి అన్నారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో 55 శాతం మార్కులు, నెట్, సెట్, పి.హెచ్.డి, బోధనలో అనుభవం ఉన్న వారికి వెయిటేజీ ఉంటుందని అన్నారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 19వ తేదీ శుక్రవారం సాయంత్రం 4 గంటల లోపు దరఖాస్తులు అందజేయాలని సూచించారు. ఈనెల 20 వ తేదీ ఉదయం 10 గంటలకు కళాశాలలో ఇంటర్వ్యూ ఉందని, ఒరిజినల్ సర్టిఫికెట్స్‌లతో హాజరుకావాలని ఆమె అన్నారు.

# ఎన్నో ఏండ్ల "చిరకాల కల".. సాకారమైనవేళ..

## - ప్రజల వినతులతో ప్రతిపాదించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం....

## - కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవతో ఆమోదం..

## - ఆర్నకొండ - మల్యాల డబుల్ రోడ్డు విస్తరణ పనులకు రూ.50 కోట్ల మంజూరు

**సూర్య రామడుగు/మల్యాల**

చొప్పదండి నియోజకవర్గంలోని కరీంనగర్ మంచిర్యాల జాతీయ రహదారిఆర్నకొండ క్రాస్ రోడ్డు నుండి మల్యాల క్రాస్ రోడ్డు వరకు సుమారు 35 కిలోమీటర్ల డబుల్ లేన్ విస్తరణ పనుల కోసం కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ రూ.50 కోట్ల ఆమోద ముద్ర వేయించారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో 412.36 కి.మీల మేరకు 34 ప్రతిపాదనలకు ఆమోదం తెలుపుతూ రూ.868 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ మేరకు కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆ నిధులను మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. వివరాలలోకి వెళితే చొప్పదండి నియోజకవర్గంలోని ఆర్నకొండ గ్రామం నుండి మల్యాల క్రాస్ రోడ్డు వరకు దాదాపు 35 కి.మీల మేరకు రోడ్డుసింగిల్ రోడ్డు ఉండడంతో కరీంనగర్ జగిత్యాల జిల్లాలకు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు గత దశాబ్ద కాలం నుండి ఎదుర్కొంటున్నారు.. ఈ రోడ్డు విస్తరణ చేపట్టాలని కోరుతూ చొప్పదండి రామడుగు గంగాధర మల్యాల మండలాలలోని పలు గ్రామాల ప్రజలు అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. గత బిఆర్ఎస్ దశాబ్ద కాలం పాలనలో వివిధ గ్రామాల ప్రజలు వినతులునిరసనలు ఆందోళనలు చేసినా గత ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినప్పటికీ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మరోవైపు చొప్పదండి నియోజకవర్గ బీజేపీ నాయకులు పలుమార్లు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసి ఈ విషయాన్ని డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని ప్రస్తావించారు. దీంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించి ఈ మేరకు ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వ నుండి రూపొందించి కేంద్రానికి పంపించారు. కేంద్ర మంత్రి గడ్కరీ ఉన్నతాధికారు లను బండి సంజయ్ కుమార్ పలుమార్లు కలిసి ఆర్నకొండ మల్యాలడబుల్ లేన్ రోడ్డు విస్తరణ పనుల అవసరాన్ని నొక్కి చెప్పారు. సానుకూ లంగా స్పందించిన కేంద్ర మంత్రి గడ్కారీ తాజాగా ఆర్నకొండ నుండి మల్యాల క్రాస్ రోడ్డు వరకు డబుల్ లేన్ రోడ్డు విస్తరణ పనులకు సీఆర్ఐఎఫ్ పథకంలో భాగంగా రూ.50 కోట్లు మంజూరు చేసింది. చొప్పదండి నియోజక వర్గంలోని దాదాపుగా 30గ్రామాల ప్రజలకు ఈ రోడ్డు విస్తరణవల్ల ఎంతో ప్రయోజనం చేకూరనుంది. చొప్పదండి ఆర్నకొండ నుండి గోపాలరావుపేట వరకు సింగిల్ రోడ్డు అద్వానంగా తయారయింది. దీంతో గత కొద్ది నెలల క్రితం గోపాల్ రావు పేట మహిళసర్పంచ్ కర్ర సత్య ప్రసన్న రెడ్డిభర్త కర్ర వెంకటరామిరెడ్డి సొంతంగా ట్రాక్టర్లతో మట్టి తెప్పించి గుంతలను పూడ్చి శ్రమదానం చేశారు. గోపాల్ రావు పేట సర్వారెడ్డిపల్లి తిరుమల పూర్ బూరుగుపల్లి గ్రామాల మధ్యన సింగిల్ రోడ్డు గుంతల మయంగా మారడంతో అద్వాన్ నా స్థితికి చేరుకుంది.. కనీసం టూ వీలర్ కూడా వెళ్ళలేని పరిస్థితి దాపురించింది. చొప్పదండి నియోజకవర్గం లోని రామడుగు గంగాధర చొప్పదండి మల్యాల మండలాల్లోని గ్రామాల ప్రజలు గత దశాబ్ద కాలం నుండి సింగిల్ రోడ్డు గుంతల మయంగా మారడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ డబుల్ రోడ్డు విస్తరణ పనులకు 50 కోట్ల నిధులను మంజూరు చేయడంతో ఆ ప్రాంత ప్రజల సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. ముఖ్యంగా చొప్పదండి అర్నకొండ రాగంపేట గోపాల రావుపేట కుర్మపల్లి తిర్మల పూర్ బూరుగుపల్లి ర్యాలపల్లి తాటిపల్లి మల్యాల %ఇ% రోడ్డు వరకు ప్రజలంతా ఇక తమ రవాణా కష్టాలు తీరిపోతాయని వ్యాపార వాణిజ్య విద్యా అవకాశాలు పెరుగుతాయని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘనత సాధించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు సీఎం రేవంత్ రెడ్డికి మీడియా సోషల్ మీడియా వేదికగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.





# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ - పనులు సకాలంలో పూర్తిచేసి బిల్లులు పొందాలి

## - మండలం లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

**సూర్య ఇబ్రహీంపట్నం**

మంజూరైన ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాలోని ఇబ్రహీంపట్నం మండలం యామాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, అంగన్వాడీ కేంద్రం, ప్రైమరీ స్కూల్ వంటగది నిర్మాణం పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడతలో మంజూరైన ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు గ్రౌండింగ్ చేసి పనులు వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.నిరుపేదలకు అవసరమైతే మహిళా సంఘాల ద్వారా రుణాలు అందజేసే విధంగా చూడాలని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలకు ఏవైనా సమస్యలు ఉన్నాయా అని లబ్ధిదారులను నేరుగా అడిగి తెలుసుకున్నారు.పనులు సకాలంలో పూర్తిచేసి బిల్లులు త్వరగా పొందాలని లబ్ధిదారులకు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఉచితంగా అందిస్తుందని, రవాణా ఖర్చులు కూలీల ఖర్చులు



లబ్ధిదారులే భరించాలని తెలిపారు.

**- అంగన్వాడీ కేంద్రం పరిశీలించిన జిల్లా కలెక్టర్**

గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలోని వంటగదిని పరిశీలించారు. చిన్నారులకు అందిస్తున్న ఆహార పదార్థాలపై నాణ్యత పై ఆరాతీశారు. అంగన్వాడి కేంద్రంలోని ప్రతి విభాగాన్ని కోడిగుడ్లను సమూలంగా పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి చిన్నారులకు గర్భిణీలకు బాలింతలకు అందిస్తున్న పోషకాహారం సదుపాయాలను తెలుసుకున్నారు. అంగన్వానికి కేంద్రాల్లోని చిన్నారులకు,గర్భిణీలకు, బాలింతలకు నాణ్యమైన ఆహారం అందించాలని కలెక్టర్ తెలిపారు.అక్టోబర్ 16 వరకు పోషణ మాసం కార్యక్రమం అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించాలని తెలిపారు.ఆరోగ్య తెలంగాణ సాధనలో భాగంగా పోషణ మాసం కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని విజయవంతంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు.పోషణ మాసంలో గర్భిణీలు, బాలింతలతో సమావేశాలు ఏర్పాటు చేసి ఆరోగ్యాకరమైన ఆహారపు అలవాట్లు, జీవనశైలి,పౌష్టికాహారం పై అవగాహనా కల్పించాలని తెలియజేశారు.

**- ప్రైమరీ స్కూల్ వంటగది నిర్మాణం పనులు పరిశీలన**

అనంతరం గ్రామంలోని ప్రైమరీ స్కూల్ వంటగది నిర్మాణపనులను పరిశీలించారు. నాణ్యత లోపించకుండా సకాలంలో పనులు పూర్తిచేయాలనీ తెలిపారు.ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ తాండలో నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. గుత్తేదారులనితో మాట్లాడి పనులు త్వరగా పూర్తిచేసి బిల్లులు పొందాలని, నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మెట్పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్, ఈ పి ఆర్ ఓ లక్ష్మణ్ రావు, హౌసింగ్ పిడి ప్రసాద్,ఎమ్మార్వో ఎంపీడీవో, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో విభిన్న పద్ధతుల్లో విద్యా బోధన

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

## - ఆకట్టుకున్న టి.ఎల్.ఎం మేళా

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలో విభిన్న పద్ధతులను అనుసరించి విద్యాబోధన చేస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు సబ్జెక్టుల వారీగా తయారుచేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (%ుూవీ%) జిల్లాస్థాయి మేళాను కలెక్టర్ సందర్శించారు. పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక పాఠశాలల్లోని ఉపాధ్యాయులు వివిధ సబ్జెక్టుల వారీగా తయారుచేసిన టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్ ఎంపిక మండల స్థాయిలో పూర్తయింది. మండలానికి పది పాఠశాలలను జిల్లా స్థాయికి ఎంపిక చేసి గురువారం మేళా ఏర్పాటు చేశారు. ఈ మేళాలో ఎంపికైన పాఠశాలల మెటీరియల్ రాష్ట్రస్థాయిలో జరిగే మేళాలో ప్రదర్శించనున్నారు. జిల్లాస్థాయి మేళాకు హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విభిన్నంగా ఆలోచించే ఉపాధ్యాయులు ఉత్తమ టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్ స్వతహాగా తయారు చేస్తున్నారని అన్నారు. తక్కువ ఖరీదుతో విద్యార్థులకు ఎక్కువ జ్ఞానం పెంపొందించే ఈ మెటీరియల్ ఎంతగానో ఆకట్టుకుంటున్నదని తెలిపారు. ఈ టిఎల్ఎం ద్వారా విద్యార్థులు నేర్చుకోవచ్చని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో టి.ఎల్.ఎమ్ ద్వారా బోధిస్తున్న విధానం తల్లిదండ్రులందరికీ తెలియాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ మేళాలో ఉపాధ్యాయులు సబ్జెక్టుల వారీగా ప్రదర్శించిన సుమారు 200 నమూనాలను వీడియో రూపంలో వివరించాలని సూచించారు. విద్యా శాఖ నిర్వహిస్తున్న కరీంనగర్ విద్యా వాహిని యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రజలకు, తల్లిదండ్రులకు మెటీరియల్ చూపించాలని అన్నారు. చక్కటి టిఎల్ఎం ప్రదర్శించిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా విద్యాధికారి మొండయ్య, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కురి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సైబర్ నేరాల నియాత్రణే లక్ష్యంగా సైబర్ వారియర్లు పని చేయాలి.

## - జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో సైబర్ నేరాలను అరికట్టడమే లక్ష్యంగా సైబర్ వారియర్లు పనిచేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే పిలుపునిచ్చారు.సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, మోసపూరిత ఆన్లైన్ కార్యకలాపాలను అరికట్టడం, తక్షణ చర్యల ద్వారా బాధితులకు న్యాయం చేయడం వంటి అంశాల్లో కృషి చేసిన సైబర్ సెల్ ఆర్.ఎస్.ఐ జునైద్, డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్ ఎస్సై శ్రీకాంత్, వేములవాడకు చెందిన రాజశేఖర్, సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ కు చెందిన వెంకటరమణలకు గురువారం ఎస్పీ ప్రశంశ పత్రాలు, ప్రోత్సాహకాలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ క్రైమ్ దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం అత్యంత కీలకమన్నారు.భవిష్యత్‌లో మరింత నైపుణ్యంతో కేసులు పరిష్కరించేలా సైబర్ వారియర్లను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.సైబర్ నేరాలకు గురైన బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి పోలీస్ స్టేషన్లో నియమించబడ్డ సైబర్ వారియర్స్, సైబర్ నేరాలపై వచ్చే పిర్యాదులపై తక్షణమే స్పందించి కేసులు నమోదు చేయాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల ద్వారా మోసపోయిన వ్యక్తుల డబ్బు బ్యాంకులో ఫ్రీజ్ అయి ఉన్నట్లయితే వీలైనంత త్వరగా డబ్బులు తిరిగి వచ్చే విధంగా కృషి చేయాలన్నారు.అనుకోని రీతిలో ఎవరైనా సైబర్ నేరానికి గురైతే కంగారు పడకుండా వెంటనే 1930 ఫోన్ నెంబర్ కు గాని,%చీజ౯్రా% పోర్టల్ లో గాని ఫిర్యాదు చేయాలని లేదా దగ్గర్లోని పోలీస్ స్టేషన్లో ఉన్న సైబర్ వారియర్ ని సంప్రదించాలని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట సైబర్ సెల్ ఆర్.ఎస్.ఐ జునైద్ సిబ్బంది ఉన్నారు.

# టెక్నికల్ కోర్సులతో ఉద్యోగ భద్రత. ఆర్థిక అభివృద్ధి

## - జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

యువత ఉద్యోగ భద్రత ఉండే టెక్నికల్ కోర్సుల్లో ఎప్పటికప్పుడు అధునిక టెక్నాలజిని నేర్చుకుని నిలదొక్కు కోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అన్నారు. గురువారం జగిత్యాల ఐటిఐ కళాశాలలో విద్యార్థులకు సర్టిఫికేట్ల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హజరై, విద్యార్థులకు సర్టిపికేట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల కరీంనగర్ రహదారి నుంచి కేవలం 850 మీటర్ల దూరంలో టిఆర్ నగర్ వద్ద రూ.5 కోట్ల తో ఐటిఐ నూతన భవనాన్ని ఏర్పాటు చేశామని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువత




ఉద్యోగ భద్రత ఉండే టెక్నికల్ కోర్సుల్లో ఎప్పటిక ప్పుడు అధునిక టెక్నాలజిని నేర్చుకుని నిలదొక్కు కోవాలని సూచించారు. ప్రస్తుతం ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రపంచం అంతట టెక్నికల్ ఉన్న వర్కర్స్ కొరత ఉందన్నారు. యువత అంతా ఒకే మూస పద్ధతిలో ఉండే ఉద్యోగాలే కాకుండా టెక్నికల్ రంగాల్లో ఉండే వారికి ఎల్లప్పుడు డిమాండ్ ఉంటుందని, అలాంటి టెక్నాలజీ ని నేర్చుకుని ముందుకు వెళ్లితే భవిష్యత్తు ఉంటుందన్నారు. విదేశాలకు పోయి లెబర్ పని చేసే కంటే స్వంత ఊళ్లో టెక్నికల్ విద్యను నేర్చుకుని పని చేసుకుంటే మంచి ఉపాధి లభిస్తుందన్నారు. మీ ఆసక్తిని బట్టి నూతన అవిష్కరణలపై దృష్టి పెట్టాలని, కాలానికి అనుగుణంగా అప్ గ్రేడ్ అయితేనే పోటీ ప్రపంచంలో తట్టుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు, నాయకులు, పాల్గొన్నారు.

## వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య పెగడపల్లి**



ప్రత్యేక ఆరోగ్య వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి అన్నారు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ తో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎంపీడ వో, ఏఎంసి చైర్మన్ మాట్లాడుతూ నేటి నుంచి ఈనెల 26 తారీకు వరకు నిర్వహిస్తున్న ఉచిత ప్రత్యేక ఆరోగ్య వైద్య శిబిరాలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఈ వైద్య శిబిరాలలో అన్ని వ్యాధులకు పరీక్షలు చేసి మందులు ఉచితంగా అందిస్తారని అన్నారు. పలు రకాల వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించి చికిత్స అందిస్తారని పేర్కొన్నారు. ఈ ప్రత్యేక హెల్త్ క్యాంపులలో పరీక్షలు చేసుకునేవారు ఆధార్ కార్డు తన వెంట తీసు కొని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి నరేష్, వైద్యులు సాకేత్ రెడ్డి, వినయ కుమారి, వెంకటేష్, ఉమామహేశ్వరి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇండోర్ క్రీడల కోర్టులను ప్రారంభించిన ప్రిన్సిపాల్

**సూర్య, సెంటినరీ కాలనీ**



మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలోని క్రీడాకారులకు యాజ మాన్యం ఇండోర్ గేమ్స్ ఆధునిక సౌకర్యాలు కల్పించి క్రీడాకారులను ప్రోత్సహిస్తుంది. ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన ఇండోర్ క్రీడల కోర్టులను గురు వారం ప్రిన్సిపాల్ బులుసు విష్ణువర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటి సారి మంథని కళాశాలను సందర్శించిన సమయంలో కళాశాల విద్యార్థులు ఇండోర్ క్రీడలను ఆధునికరించాలని అభ్యర్థించారు. స్పందించిన విసి తక్షణమే నిధులను మంజూరు చేశారు. మూడు లక్షల రూపాయలతో సింథటిక్ రబ్బర్ మ్యాట్లతో మూడు షటిల్ బాడ్మింటన్ కోర్టులు, రెండు లక్షల రూపాయలతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన రబ్బర్ కబడ్డీ మ్యాట్లు, అలాగే టేబుల్ టెన్నిస్ కు మ్యాట్లు మంజూరు చేశారు. దీనికి తోడు నాలుగు క్యారమ్ బోర్డులు, పది చెస్ బోర్డులతో అన్ని క్రీడలను ఒకే చోట ఏర్పాటు చేసే విధంగా ప్రిన్సిపాల్ పెద్ద ఇండోర్ షెడ్ ను కేటాయించారు. రాత్రి వేళలోను ఆడుకునేలా చక్కటి ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఆధునీకరించిన ఇండోర్ గేమ్స్ ను విద్యార్థులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి సిహెచ్.సుమన్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ విజయ్ పాల్, ఫిజికల్ డైరెక్టర్లు పింగళి కృష్ణారెడ్డి, జి. సునీల్ కుమార్, ఏఇఇ ప్రభాకర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో ఘనంగా ప్రారంభమైన ఎస్ జి ఎఫ్ అండర్ 19 క్రీడలు

### - పోటీలను ప్రారంభించిన డి ఐ ఈ ఓ నారాయణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్స్ లో 69వ ఎస్ జి ఎఫ్ కరాటే, బాక్సింగ్ , తైక్వాండో, థాంగ్ తా మార్షల్ ఆర్ట్స్ క్రీడలకు సంబంధించి ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించడం జరిగినదని అండర్ 19 ఆర్గనైజింగ్ సెక్రెటరీ జి మధు జాన్సన్ తెలిపారు. ఈ క్రీడా పోటీలను జగిత్యాల డి ఐ ఈ ఓ నారాయణ , రిటైర్డ్ డి ఐ ఈ ఓ మనో హర్ ముఖ్య అతిథులుగా వచ్చి ఈ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ ఇటీవల కాలంలో తెలంగాణలోని నిఖత్ జరీన్, సిరాజ్ , దీప్తి వంటి వారికి నజరానా ఇస్తూ ప్రోత్సహిం చిందని గుర్తు చేశారు.మీరు కూడా వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ క్రీడా పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ లోని వివిధ జూనియర్ కళాశాలల నుండి దాదాపుగా 260 మంది క్రీడా కారులు వివిధ క్రీడా అంశాలలో పోటీపడి రాష్ట్ర స్థాయి కి ఎంపికయ్యారని అన్నారు. ఈ ఎంపిక పోటీలకు పీడీ లు , కోచ్ లు బి.రాజశేఖర్ ,సరిత, మర్రిపెల్లి శ్రీనివాస్, పవన్ , రాజేందర్ , జి సంతోష్ , నవీన్ , రాజశేఖర్ , నరేష్ , గౌతమ్ , శ్రీకాంత్ ,వివిధ కళాశాలల క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

**సూర్య, హుజురాబాద్**



సేవాపక్షం అభయాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు చిత్రలేఖన పోటీలను బిజెపి మహిళా మోర్చా నాయకులు నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ సెకండరి బాలుర, బాలికల పాఠశాలలో చిత్రలేఖన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు ఒడ్నాల చంద్రిక, పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, కన్వీనర్ గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, యాంసాని శశిధర్, నరాల రాజశేఖర్, సారయ్య, వెంకటేష్, భాగ్య, మంజుల, భాగ్య, అపర్ణ, పావని, భాగ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనము - రైతన్నకు ఆపన్న హస్తము

**సూర్య గన్నేరువరం**



ప్రొఫెసర్ జయశంకర్ తెలం గాణ వ్యవసాయ విశ్వవి ద్యాల యం వారు రాష్ట్ర వ్యాప్త ంగా ప్రతి రెవెన్యూ గ్రామంలో ముగ్గురు రైతులకు, పరిశోధనా కేంద్రాల్లో అభివృద్ధి చేసిన నాణ్యమైన విత్తనాన్ని సరఫరా చేసి, విత్తనోత్పత్తిని గ్రామంలోనే ప్రోత్సహించేందుకు గ్రామగ్రామాన నాణ్యమైన విత్తనం (Quality Seed in Every Village QSEV) అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామంలో వరి (JGL- 24423) క్షేత్రాలను పరిశీలించి, బెరు కులు తీసివేయాలి అని సూచించారు. పైరులో కొద్దిగా ఆకుముడతను గమనించడం జరిగింది.ఆకుముడత నివారణ కొరకు కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 2g ఒక లీటర్ నీటికి చొప్పున పిచికారీ చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం కరీంనగర్ ప్రధాన శాస్త్రవేత్త డా.బి. రాంప్రసాద్, శాస్త్రవేత్తలు డా. జి. ఉషారాణి, ఇ. ఉమారాణి, మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారి కీర్తి, రైతులు చాడ లక్ష్మా రెడ్డి, పంబాల అనిల్,గ్రామానికి చెందిన ఇతర రైతులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు గురువారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తం 168 ఖాళీ క్వార్టర్లు ఉండగా, మెడికల్, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 56 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 08 మంది ఉద్యోగులు హాజరై, 08 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఎస్టేటు జీఎం యం.రాంమోహన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి, టి.మల్లిక, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డివై.పియం వి.సునీల్ ప్రసాద్, సివిల్ విభాగం అధికారి ఫణీంద్ర, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, దాసు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ డిఈ మధుసూదన్ కు సన్మాణం

**సూర్య ఇబ్రహీంపట్నం**



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మెట్ పల్లి డివిజన్ విద్యుత్ శాఖ అదికారి మధుసూదన్ ఉ సహకారసంఘ చైర్మన్ అంకతి రాజన్న ,గ్రామ రైతులతో కలిసి శాలువలతో సన్మాణించి మొదటిసారి గ్రామానికి రావడం పట్ల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎఇ సతిష్ ,రాధరపు దేవదాస్, మాలేపు శంకర్, బుర్రి లక్ష్మీ నారయణ, గుడ రాజేంధర్, మాలేపు శ్రీనివాస్,కుమ్మరిపెల్లి మల్లేష్ ,కోటగిరి రమేష్ విధ్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనన్న జన్మదిన వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



నిత్యం ప్రజల్లో ఉంటూ..ప్రజా క్షేమమే తన ధ్యేయంగా ప్రజల కొరకే ఊపిరి ఉన్నంత వరకు అంటూ అహర్నిశలు శ్రమి స్తున్నా ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలను సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్యే గా,ప్రభుత్వ విప్ గా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలను సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.శీనన్న జన్మదిన సందర్భంగా శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో రోగులకు ఉచితంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు.ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కిందిస్థాయి నుండి వచ్చిన ఆది శ్రీనివాస్ అంచలంచలుగా ఎదుగుతూ ప్రభుత్వ విప్పుగా బాధ్యతలు చేపట్టారని అన్నారు.ధార్మిక కార్మిక క్షేత్రాలైన వేములవాడ,సిరిసిల్ల ను అన్ని రంగాలలో అభివృద్ధి చెందిస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు. అనునిత్యం ప్రజలతో మమేకమై వారి కష్టసుఖా ల్లో పాలుపంచుకుంటూ చెరగని ముద్ర వేసుకుంటున్న గొప్ప వ్యక్తి శ్రీనివాస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు చొప్పదండి ప్రకాష్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, పిసిసి కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్,గడ్డం నరసయ్య, సూర దేవరాజు, కత్తెర దేవదాస్, చొక్కాల రాము, ఎల్లే లక్ష్మీనారాయణ,బోప్ప దేవయ్య,ఆడెపు చంద్రకళ, కల్లూరి చందన,రాగుల జగన్,గోలి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయికి ఆటలకు పురాతన పాఠశాల విద్యార్థుల ఎంపిక

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఈనెల 9, 10 తేదీలలో జరిగిన మండల స్థాయి కబడ్డీ కోకో వాలీబాల్ ఆటల పోటీలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల పురాతన జగిత్యాల చెందిన విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి ఆటల పోటీలకు ఎంపిక కావడం జరిగింది. వీరు వచ్చే నెలలో జరగబోయే ఆటలలో పాల్గొంటారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ, సీనియర్ ఉపాధ్యాయులు సూర్య ప్రకాష్, ఆనందరావు, శ్రీనివాస్, సంజీవయ్య, మల్లికార్జున్, సురేందర్, పద్మ, ఇతర ఉపాధ్యాయులు పిడి శ్రీనివాస్ అభినందించారు.



# ఘనంగా ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలు

సూర్య, రాయికల్



రాయికల్ పట్టణ కేంద్రంలో ప్రపంచ వెదురు దినోత్సవాన్ని మండల అధ్యక్షులు సిలివేరి సురేష్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని భరతమాత విగ్రహం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు డీజే చప్పులతో ర్యాలీగా బయలుదేరి తహసీల్దార్ నాగార్జున కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సిలివేరి సురేష్ మాట్లాడుతూ ప్రకృతిలో లభించే వెదురుతో చాటలు, గంపలు, విసన కర్రలు, చిబ్బులు గృహోపకరమైన వస్తువులను అందంగా తయారు చేసి ఊరూరా తిరుగుతూ అమ్ముకొని జీవనం సాగిస్తున్నామని అన్నారు.ఇతర రాష్ట్రాలలో మేదరులు (మహేంద్రులు) ఎస్సీ,ఎస్టీ జాబితాలో కొనసాగితే తెలంగాణ రాష్ట్రంలో బీసీ-ఏ జాబితాలో కొనసాగుతున్నామని దీనివల్ల ఉద్యోగ,ఉపాధి అవకాశాల్లో చాలా నష్టపోతున్నామని, ఎస్టీ జాబితాలో చేర్చి మహేంద్రుల అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.మండల పరిధిలో ప్రభుత్వ అసైన్డ్ భూములలో వెదురు మొక్కలను పెంచి దాని ఫలాలను మహేంద్ర కులస్తులకు అందించాలని కోరారు. మండల కేంద్రంలో మహేంద్ర కమ్యూనిటీ భవనం నిర్మాణానికి 20 గుంటల ప్రభుత్వ భూమి మంజూరు చేయాలని, మేదర ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మహేంద్ర కులస్తులకు శిక్షణ ఇప్పించి ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని అన్నారు. వ్యాపార విస్తరణ కోసం ప్రభుత్వం సబ్సిడీపై ద్విచక్ర వాహనాలు అందజేయాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన మహేంద్ర కులస్తులకు మేదర పింఛన్ మంజూ రు చేయాలన్నారు. గడ్డి జాతికి చెందిన వెదురు ను ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మహేంద్ర మేదర సంఘం జిల్లా అధ్యక్షులు ఇందూరి గంగాధర్,రాయికల్ మండల అధ్య క్షులు సిలివేరి సురేష్,పట్టణ సంఘం అధ్యక్షులు ఊరేడి లక్ష్మీనర్సయ్య,రాజేశం,చంద నర్సయ్య, ఆశాలు, మల్లయ్య,ప్రతాప్, కనికరం స్వామి, సాయిలు,రాజేశం, శేగంటి శేఖర్,గోపి, రాజు,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## "భరతనాట్యం"లో రాణిస్తున్న "లహరిక"

**- ప్రోత్సాహం అందిస్తున్న తల్లిదండ్రులు ఉపాధ్యాయులు..**

సూర్య రామడుగు



చదువుతోపాటు విద్యార్థులకు శారీరకంగా మానసికంగా ప్రశాంతత కోసం ఆటపాటలు క్రీడలను ప్రోత్సహిస్తూ ఉపాధ్యాయులు అన్ని రంగాలలో విద్యార్థినిలను ముందుకు తీసుకెళుతున్నారు. వివరాల్లోకి వెళితే రామడుగు మండలం వెదిర గ్రామంలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎం పి హెచ్ డబ్ల్యు లహరిక అనే విద్యార్థిని విద్యనభ్యసిస్తుంది. కాగా విద్యతోపాటు తనకున్న ప్రతిభ కూచిపూడి భరతనాట్యంలో రాణిస్తూ ముందుకు వెళుతుంది. మండల స్థాయిలో ఎంపికై జిల్లాస్థాయిలో నిర్వహించిన కళా ఉత్సవంలో పాల్గొని తన నైపుణ్యాన్ని ప్రదర్శించింది. ఉత్సవంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని లహరిక తన నాట్యంతో మంత్రం మంత్రముగ్ధుల్ని చేసింది. మరి ఇలాంటి విద్యార్థినిలకు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉపాధ్యాయుల సహకారం ఎంతో ఉన్నప్పటికీ మనము కూడా అభినందిద్దాం..



## పారమిత వరల్డ్ స్కూల్‌లో ముందస్తు బతుకమ్మ సంబురాలు

సూర్య కరీంనగర్

అల్గునూరులోని పారమిత వరల్డ్ స్కూల్ ప్రాంగణం బుధవారం బతుకమ్మ పూలతో కళకళలాడింది. ముందస్తుగా నిర్వహించిన బతుకమ్మ సంబురాలలో విద్యార్థులు సంతోషంగా పాల్గొన్నారు.పాఠశాలలోని వివిధ హౌసెస్ విద్యార్థులు తమ సృజనాత్మకతతో ప్రత్యేకమైన బతుకమ్మలను తయారు చేసి ప్రదర్శించారు. పూలతో అలంకరించిన ఆ బతుకమ్మలు అందరి దృష్టిని ఆకర్షించాయి. విద్యార్థులు బతుకమ్మ పాటలు పాడుతూ, సాంప్రదాయ నృత్యాలతో ఉత్సవాన్ని మరింత అందంగా తీర్చిదిద్దారు. విద్యార్థులు తయారుచేసిన బతుకమ్మల చుట్టూ అందరూ కలసి ఆడిపాడి సంబరాలను ఆస్వాదించారు.ఈ సందర్భంగా పారమిత పాఠశాల చైర్మన్ డా. ఈ. ప్రసాదరావు విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. "బతుకమ్మ పూల వలె మనందరి జీవితాలు సౌందర్యంతో, ఆనందంతో కళకళలాడాలని కోరుకుంటున్నాను. సాంప్రదాయాలను సజీవంగా ఉంచి, వాటి విలువలను తరతరాలకు పంచడంలో విద్యార్థులు ముందుండాలి" అని ఆయన సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ఈ. ప్రసూన, వి.యూ .ఏం ప్రసాద్, ప్రిన్సిపాల్ శ్రీకర్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిని పట్టించుకోని కొడుకులకు ఆర్డీవో కౌన్సిలింగ్

సూర్య, వీణవంక

వృద్ధాప్యంలో తనను కన్నకొడుకులు పట్టించుకోవడంలేదని కలెక్టర్ కు ఓ వృద్ధురాలు ఇచ్చిన ఫిర్యాదుతో అధికారులు దర్యాప్తు చేశారు. వివరాల మేరకు... వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన ఖంభాల రాయమల్లు భార్య చెన్నమ్మ ని తన ఇద్దరు కుమారులు పోషించడం లేదని హుజురాబాద్ ఆర్డీవో కి ఫిర్యాదు చేయగా ఆయన రాయమల్లు, అతని భార్య పోషణ నిమిత్తం ఇద్దరు కుమారులను ఒక్కొక్కరిని నెలకు 4000 రూపాయలు ఇవ్వాలని ఆదేశం ఇచ్చారు. ఆర్డీవో ఇచ్చిన ఆదేశంను అమలు చేస్తున్నారా లేదా అనే విషయమై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా సంక్షేమ అధికారి ఆదేశించడంతో గురువారం వారి టీమ్ మెంబర్స్ విచారణ చేపట్టగా తన కుమారులు తనను పోషించడం లేదని రాయమల్లు తెలిపారు. ఇద్దరు కుమారులకు కౌన్సిలింగ్ నిర్వహించి తల్లిదండ్రులని పోషించాలని, పోషించనిచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోగలమని తెలిపారు. కౌన్సిలింగ్ తదనంతరం తన ఇద్దరు కుమారులు తల్లిదండ్రుల పోషణను చూసుకోగలమని, కనీస సౌకర్యాలను సమకూర్చగలమని పేర్కొన్నారు. ఇద్దరి కుమారుల ద్వారా రూ. 16 వేలు వారి తల్లిదండ్రులకు ఇప్పించారు. ఈ విచారణలో బేతికల్ ఆర్ఐ రవి, డివిసి కౌన్సిలర్ పద్మావతి, చైల్డ్ హెల్ప్ లైన్ సాయి కిరణ్ గౌడ్, పోలీస్ కానిస్టేబుల్ పి. వినోద్ కుమార్, ఆంజనేయులు పాల్గొన్నారు.



## నాణ్యమైన విత్తనము - రైతన్నకు ఆపన్న హస్తం

సూర్య, చొప్పదండి



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలం వారు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి రెవెన్యూ గ్రామంలో ముగ్గురు రైతులకు, పరిశోధనా కేంద్రాల్లో అభివృద్ధి చేసిన నాణ్యమైన విత్తనాన్ని సరఫరా చేసి, విత్తనోత్పత్తిని గ్రామంలోనే ప్రోత్సహిం చేందుకు గ్రామగ్రామాన నాణ్యమైన విత్తనం (క్వాలిటీ సీడ్ ఇన్ ఏవరి విలేజ్) అనే కార్యక్రమం చేపట్టారు.ఇందులో భాగంగా గురువారం చొప్పద ండి మండలం కొలిమికుంట గ్రామంలో వరి (జె జి ఎల్ - 24423) క్షేత్రాలను పరిశీలించి, బెరుకులు తీసివేయాలి అని సూచించారు. పైరులో కొద్దిగా ఆకుముడతను గమనించడం జరిగింది, ఆకుముడత నివారణ కొరకు కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 2జి ఒక లీ నీటికి చొప్పున పిచికారీ చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ పరిశోధన స్థానం కరీంనగర్ ప్రధాన శాస్త్రవేత్త డా.బి. రాంప్రసాద్, శాస్త్రవేత్తలు డా. జి. ఉషారాణి, ఇ. ఉమారాణి, మండల వ్యవసాయ అధికారి వి.వంశీ కృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారి రమ్య జ్యోత్స్న, రైతులు ఏ. తిరుపతి, ఏ. అశోక్, పి. కొమురయ్య, గ్రామానికి చెందిన ఇతర రైతులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రోడ్డెక్కిన కౌలు రైతు..

**- రోడ్డుపై నిరసన, ట్రాఫిక్ జాం**

**- రైతును పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు**

సూర్య, మెట్‌పల్లి:-



యూరియా కోసం కౌలు రైతు రోడ్డెక్కి నిరసన తెలిపిన ఘటన పట్టణంలో చోటు చేసుకుంది.పట్టణంలోని పాత బస్టాండ్ చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై పట్టణానికి చెందిన కౌలు రైతు సంపంగి సంపత్ రోడ్డుకు అడ్డంగా తన ద్విచక్ర వాహనం అడ్డుపెట్టి తనకు యూరి యా బస్తా కావాలని నిరసన తెలుపుతూ ప్రభుత్వం కు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. గత కొద్ది రోజుల నుండి యూరియా కోసం ఆఫీసర్ల చుట్టూ తిరిగినా ఒక బస్తా కూడా ఇవ్వట్లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. దీంతో రహదారిపై ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడ చేరుకొని ట్రాఫిక్ క్లియర్ చేసి కౌలు రైతు ను పోలీస్ స్టేషన్ తరలించారు.

## హుజురాబాద్ కు ఈజీఎస్ కింద పనుల కేటాయింపు

సూర్య, హుజురాబాద్

హుజురాబాద్ మండలంలోని వివిధ గ్రామాలకు ఈజీఎస్ కింద పలు అభివృద్ధి పనులు ప్రభుత్వం కేటాయించిందని హుజురాబాద్ మండల పంచాయతీరాజ్ ఏఈఈ దస్తారి కావ్య తెలిపారు. ఇందులో కందుగుల గ్రామంలో 12 లక్షలతో అంగన్ వాడీ భవన నిర్మాణం, తుమ్మనపల్లి, మాందాడి పల్లి, అంబేద్కర్ నగర్ గ్రామాల గ్రామపంచాయతీ భవనాలకు ఒక్కొక్కటి 20 లక్షల రూపాయలతో నిర్మాణం, 10 గ్రామాలలో కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించిందన్నారు. వీటిని ప్రభుత్వ నియమ, నిబంధనల ప్రకారం జరుగుతుందని ఆమె తెలిపారు.



## రాజన్న ఆలయ హుండీ ఆదాయం 1.21 కోట్లు

సూర్య, వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఉండి ఆదాయాన్ని గురువారం లెక్కింపు నిర్వహించారు. ఈ హుండీ లెక్కింపులో నగదు రూ. 1,21, 70,150, మిశ్రమ బంగారం 064 గ్రాముల 900 మిల్లీ గ్రాములు, మిశ్రమ వెండి 7 కిలోల 300 గ్రాములు వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి ఎల్ రమాదేవి పేర్కొన్నారు. ఈ హుండీ లెక్కింపులో ఏసీ కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, శివరామకృష్ణ భజన మండలి పాల్గొన్నారు. ఎస్పీఎఫ్, హోమ్ గార్డు అవుట్సోర్సింగ్ సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూసారు.



## ప్రభుత్వ విప్ 'ఆది'కి ఆలయ ఉద్యోగుల సంఘం సత్కారం

సూర్య, వేములవాడ

వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీని వాస్‌కి జన్మదినం సందర్భంగా రాజన్న ఆలయ ఉద్యోగుల యూని యన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషిని కొనియాడుతూ యూనియన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపి, ఆయనను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆది శ్రీనివాస్ ని ఉద్యోగుల బృందం శాలువాతో సత్కరించి, ఆలయ అభివృద్ధి కార్యక్రమాల్లో వారి అంకితభావం, సేవలను కొనియాడుతూ రాతపూర్వక మెమెంటోను బహుకరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, ఆలయ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ ఆలయ ఉద్యోగుల సేవలను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరింత సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## ప్రభుత్వ విప్ 'ఆది'కి ముఖ్యమంత్రి శుభాకాంక్షలు

సూర్య, వేములవాడ

ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# బాపు చూపు సజీవం..!



**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రామయ్యపల్లి గ్రామానికి చెందిన పెంద్రు బుచ్చిరెడ్డి (77) అనే వృద్ధ రైతు ఆరోగ్యంతో గురువారం మృతి చెందారు. బుచ్చిరెడ్డి చూపును బతికించేందుకు ఆయన కొడుకులు స్ఫూర్తిదాయకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. ఇద్దరు అందులకు చూపును ప్రసాదించేందుకు తండ్రి కార్నియాలను దానం చేసి ఆదర్శంగా నిలిచారు. పెంద్రు బుచ్చిరెడ్డికి భార్య భాగ్యమ్మ, కూతురు అల్లుడు రత్నమాల – మహేందర్ రెడ్డి, కొడుకులు కోడలు మైపాల్ రెడ్డి – వనిత, రఘుపాల్ రెడ్డి – లావణ్య తోపాటు మనమండ్లు, మనమరాళ్లు ఉన్నారు. అనారోగ్యంతో ఉన్న బుచ్చిరెడ్డి గోదావరిఖని గౌతమ్ నగర్ లో నివాసం ఉంటున్న చిన్న కొడుకు రఘుపాల్ రెడ్డి దగ్గర ఉంటున్నాడు. గురువారం అపస్మారక స్థితిలో ఉన్న తండ్రిని హుటాహుటిన ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందారని వైద్యులు తెలిపారు. తండ్రిని కోల్పోయిన దుఃఖంలో కూడా ఇద్దరికీ చూపును ప్రసాదించడానికి, తన తండ్రి కళ్ళను బ్రతికించు కునేందుకు పెద్దకొడుకు మహిపాల్ రెడ్డి తండ్రి నేత్రాలను దానం చేయాలని నిర్ణయిం చుకు న్నాడు. ఇదే విషయాన్ని కుటుంబ సభ్యులకు చెప్పి వారిని ఇప్పించారు. అప్పటికే సదాశయ ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న అవయవదానంపై అవగాహన కలిగి ఉన్న మహిపాల్ రెడ్డి తండ్రి నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. విషయం తెలిసిన మమత ఆస్పత్రికి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ టీ.వీ. రాజశేఖర్ రెడ్డి, లయన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ కజంపురం రాజేందర్ వెంటనే సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి వాసుకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన వాసు ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో, వారి స్వగ్రామమైన రామయ పల్లిలో బుచ్చిరెడ్డి కార్నియాలను సేకరించేందుకు ఫౌండేషన్ జాతీయ ముఖ్య సలహాదారులు నూక రమేష్ ద్వారా తరలి వెళ్లారు. మృతుని నేత్రాలను సేకరించి హైదరాబాద్ కు తరలించారు. నేత్ర దాతకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. విషాదంలో కూడా మరో ఇద్దరికి కంటి చూపును ప్రసాదించడానికి, మృతుని నేత్రాలను సజీవంగా ఉంచేందుకు కుటుంబ సభ్యులు తీసుకున్న నిర్ణయాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మచారి, ప్రచార కార్యదర్శి వాసు, జిల్లా గౌరవ అధ్యక్షులు లగిశెట్టి చంద్రమౌళి తదితరులు అభినందించారు.




## ఎనుగల్ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్

### - చందుర్తి ఎస్సై జె.రమేష్

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం ఎనుగల్ గ్రామం లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంను ఎస్ఐ జె.రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలతో శాంతి భద్రతలు, సామాజిక సమస్యలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, ముఖ్యంగా ఎ పి కే యాప్‌ల ద్వారా జరిగే మోసాలకు ఎవరూ గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తెలియని లింకులు క్లిక్ చేయడం, అనుమానాస్పద యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం వలన వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ అకౌంట్ నంబర్లు మోసగాళ్లకు వెళ్లిపోతున్నాయని హెచ్చరించారు. అలాగే ఫోన్ ద్వారా ఓ టీ పి లు అడిగే వారు, బ్యాంకు ఉద్యోగులమని చెప్పే మోసగాళ్లపై నమ్మకం ఉంచవద్దని, ఏవైనా అనుమానాస్పద కాల్స్ లేదా యాప్‌ల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని గ్రామస్థులను కోరారు. యువత గంజాయి, మత్తు పదార్థాలు, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఇవి వ్యక్తిగత జీవితాన్ని, కుటుంబాన్ని, సమాజాన్ని దెబ్బతీసేలా చేస్తాయని హెచ్చరించారు. విద్య, ఉపాధి వైపు దృష్టి పెట్టి సక్రమమైన మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సామాజిక సమస్యలను చొరవ తీసుకుని పరిష్కరించుకోవాలని ఎస్ఐ రమేష్ సూచించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాక్సింగ్ లో సత్తా చాటిన కమాన్పూర్ విద్యార్థినులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్ జిఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో జరిగిన అమ్మాయిల బాక్సింగ్ పోటీలలో కమాన్పూర్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు ప్రతిభ చూపి పతకాలను కైవసం చేసుకున్నారు. జి.బిందు(8వ తరగతి)గోల్డ్ మెడల్, డి.అక్షయ(10వ తరగతి)సిల్వర్ మెడల్, పి.శశిరేఖ(9వ తరగతి) సిల్వర్ మెడల్ సాధించారు. విద్యార్థినులు బాక్సింగ్ లో విశేష ప్రతిభ చూపించి పథకాలు సాధించడంలో కీలక పాత్ర పోషించిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బి.రేణుకని, మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు ఐ.విజయ్ కుమార్ అభినందించారు. విద్యార్థినులను అభినందిస్తూ రాష్ట్రస్థాయిలో త్వరలో జరిగే పోటీల్లో విజయం సాధించే దిశగా కృషి చేయాలని కోరారు.



## ఘనంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బర్త్ డే వేడుకలు

**సూర్య కోనరావుపేట**

రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బర్త్ డే వేడుకలు కోనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయ ఎల్లయ్య మాట్లాడుతూ... అధికారం ఉన్న లేకున్నా నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై స్పందిస్తూ నియోజకవర్గ అభివృద్ధితో పాటు కోనరావుపేట మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న పేదల నాయకుడు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అని అన్నారు. పేదల సంక్షేమం కోసం నిత్యం కృషి చేస్తున్న గొప్ప నాయకుడు ఆది శ్రీనివాస్ అని కొనియాడారు. అనంతరం వేములవాడ రాజరాజేశ్వర స్వామి గోశాలలో రాజన్న కోడెలకు పండ్లు, కూరగాయలను మేతగా అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, సింగిల్ విండో చైర్మన్ బండ నరసయ్య, అబ్బసాని శంకర్ గౌడ్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి ప్రభాకర్ ,డైరెక్టర్లు వెంగలి వెంకన్న, నాగరాజు, ప్రభాకర్ రెడ్డి, అజీమ్ పాషా, గొట్టిపర్తి లతా రామచంద్రం, నాగభూషణం,,జిల్లా నాయకులు భాస్కర్, నందు గౌడ్ ,రుక్మిణి,అతికం శ్రీనివాస్, ఇప్ప రాములు, రమేష్ రెడ్డి, పల్లె రవీందర్ రెడ్డి, నాలుక సత్యం, కర్రెల్ల భాస్కర్,సదానందం, బండి ప్రభాకర్,కార్తీక్ గౌడ్, వినయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సిసిఐ సమావేశంలో పాల్గొన్న జమ్మికుంట వ్యాపారులు

**సూర్య జమ్మికుంట**

కరీంనగర్ జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయంలో పమేల సత్పతి. ఆధ్వర్యంలో రాబోయే ఖరీఫ్ 2025–2026 మార్కెటింగ్ పత్తి సీసన్ క్రయ విక్రయాల గురించి సమావేశం నిర్వహించారు జిల్లాలో ఉన్న మార్కెటింగ్ ఉన్నత అధికారులతో, సీసీఐ సెంటర్ల అధికారులతో ప్రముఖ జిల్లాలో ఉన్న పత్తి అడితి వ్యాపారస్థులతో సమావేశం ఏర్పాటు చేసారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు సజావుగా చేయాలని అవసరమైన చోట సీసీఐ సెంటర్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు ఇందులోకరీంనగర్ జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి షాబోద్దీన్ జమ్మికుంట మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్. మల్లేశం జమ్మికుంట సీసీఐ సెంటర్ ఇంచార్జి చంద్రశేఖర్, అర్తి దారుల సంఘం, దాడువై ల సంఘం, హమాలీల సంఘం అధ్యక్షులు ఎరబెల్లి రాజేశ్వర్ రావు జమ్మికుంట పత్తి వ్యాపారస్థులు దొనకొండ మల్లారెడ్డి బచ్చు భాస్కర్ పలువురు అడతి వ్యాపారులు పాల్గొన్నారు.



## నల్లి పురుగుల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ మండలం లో గల రాజాపూర్, గుండారం, గొల్లపల్లి గ్రామలలో "నాణ్యమైన విత్తనం–రైతన్నకు నేస్తం" కార్యక్రమంలో భాగంగావ్యవసాయ శాస్త్రవేత్త, వ్యవసాయ అధికారులు పంట క్షేత్రాలను సందర్శించారు. విత్తన ఉత్పత్తి క్షేత్రాలకు మెలకువలు అందించి వాటి ద్వారా ఉత్పత్తి అయినటువంటి విత్తనాలను తోటి రైతులకు ఇవ్వడం ద్వారా గ్రామాల్లో విత్తన స్వయం సమృద్ధి చేయడం.దానికి గాను శాస్త్రవేత్త గారు బెరుకుల ఏరివేత, ప్రస్తుతం పాటించవలసిన సస్యరక్షణ చర్యలు తెలియ చేశారు. సస్యరక్షణ చర్యలలో భాగంగా వరిలో ఆకునల్లి ఉధృతిని గమనించడం జరిగిందని, ఆకునల్లి ఆశించిన వరి పైరు గమనించి నట్లయితే ఆకులపై ముదురు గోధుమ నుండి పసుపు రంగులోకి పౌడర్ చల్లిన విధంగా మచ్చలు ఏర్పడతాయన్నారు. దీని ఉధృతి అధికంగా ఉన్నప్పుడు ఆకులు పండు వారి పత్రహరితాన్ని కోల్పోయి పైరు పసుపు నుండి ముదురు గోధుమ రంగులోకి మారుతుందని, ఇట్టి ఆకునల్లి ఆశించిన పైరును గమనించినట్లయితే ఆకుల పై నల్లి పురుగులు చాలా చిన్నవిగా కదులుతూ కనిపిస్తాయన్నారు. దీని నివారణకు గాను రైతు సోదరులు ఒబెరాన్ వంటి మందులను 1 ఎంఎల్ ఒక లీటర్ నీటికి కలుపుకొని పైరుపై పిచికారి చేయాలని సూచించారు. అదే విధంగా కాండం కుళ్ళు ఆశించిన లక్షణాలు గమనించడం జరిగింది. దీని నివారణ గాను హెక్సాకొనజల్ 2 ఎంఎల్ ఒక లీటర్ నీటికి కలుపుకొని పిచికారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా.బి.సతీష్, చంద్ర, సీనియర్ శాస్త్రవేత్త హెడ్ఏఆర్ ఎస్.కూనారం, జి.రామకృష్ణ, మండల వ్యవసాయ అధికారి కమాన్పూర్, వ్యవసాయ విస్తరణ అధికారి అనూష, రైతులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యంతో సమస్యలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యంతో సమస్యలు తలెత్తుతున్నాయని ఏఐటియుసి యూనియన్ జనరల్ సెక్రటరీ కె రాజ్ కుమార్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వై.వి.రావు, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఎల్.ప్రకాష్, సెంట్రల్ సెక్రటరీ జూపాక రామ్ చందర్ లు అన్నారు.ఆర్జీ–3 డివిజన్ ఓసిపి –2 ప్రాజెక్ట్ లో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ లో ఆయన మాట్లాడారు. సింగరేణి భవిష్యత్తు, సింగరేణిలో రాజకీయ జోక్యం,లాభాల వాటా, స్ట్రక్చర్ సమావేశంలో ఒప్పుకొని జారీ చేయకపోవడం, సొంత ఇంటి పథకం, క్రొత్త బావులు, డిస్మిస్ కార్మికులకు ఒక అవకాశం ఇవ్వాలని, యాజమాన్యం మొండివైఖరి, కార్మికులపై నిర్లక్ష్యం ఇలాంటి సమస్యలపై యాజమాన్యాన్ని హెచ్చరించడం జరిగిందని, ఈ నెల 19వ తేదీన జిఎం ఆఫీస్ ల ముందు జరిగే ధర్నాలో కార్మికులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. అయిన కూడా యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తే సమ్మె కైనా సిద్ధంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.ఈ గేట్ మీటింగ్ బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్ సి రెడ్డి అధ్యక్షతన నిర్వహించగా వైస్ ప్రెసిడెంట్ క్రాంతి, ఓసీపీ –2 అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు ఎ. పోచయ్య, కే సంపత్, సురేష్, ఏ ఎల్ పి ఫిట్ సెక్రటరీ గంగాధర్, రాజు, సారా రమణయ్య, ఎన్ వి రాజు, చారి, వెంకటేశ్వర్లు వెంకట్ స్వామి శ్రీనివాస్, రమేష్, కుమార్, ఎం శ్రీనివాస్, సేఫ్టీ కమిటీ మెంబర్స్, మైన్స్ కమిటీ మెంబర్స్, నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

## కార్మికులకు దీపావళి బోనస్ రూ.1.50 లక్ష అందచేయాలి

### - హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ డిమాండ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేసే కార్మికులకు దీపావళి బోనస్ రూ.1.50 లక్ష అందచేయాలని హెచ్ఎంఎస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ, జేబీసీసీ మెంబర్ రియాజ్ అహ్మద్ డిమాండ్ చేశారు.అడ్రియాల గనిలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ లో ఆయన మాట్లాడారు.జనరల్ అసిస్టెంట్ సర్ఫేస్ సర్కులర్ ని తక్షణమే రద్దు చేసి ఆర్జీ–3 సర్ఫేస్ పోస్టులు ఇవ్వాలని, డిస్ట్రిబ్యూషన్ లో చెప్పిన పనిని మళ్లీ మార్చరాదని, ఇంకొక పనికి చెప్పరాదని, జెబిసిఎల్ అగ్రిమెంట్ ఉందని గుర్తు చేశారు. వాటిని అమలు చేయాలని హెచ్చరించారు.22వ తేదీన జరగబోయే దీపావళి బోనస్ రూ.1.50 లక్ష ఇవ్వాలని, ఈ డిసెంబర్ తో గెలిచిన యూనియన్ గడువు ముగియడంతో త్వరలోనే ఎన్నిక వస్తుందని, ఈసారి గెలిచేది హెచ్ ఎంఎస్ జాగృతి మాత్రమేనని భవిష్యవాణి చెప్పారు దానికోసం కార్మికుల ంతా హెచ్ఎంఎస్ పక్షాన ఉంటూ మేము చేసే పోరాటాలలో కలిసే రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గోషిక అశోక్, సెంట్రల్ కమిటీ మెంబర్ ఇస్మాయిల్, మద్ది బీరయ్య, ఆర్జీ–3 వైస్ ప్రెసిడెంట్ కొమ్ము మదన, అడ్రియాల ప్రాజెక్టు ఏరియా ఇన్చార్జి వైస్ ప్రెసిడెంట్ శాంతి స్వరూప్, బ్రాంచ్ సెక్రటరీ కోట మహేష్, ఫిట్ సెక్రెటరీ రేవల్లి రాజశేఖర్, సోషల్ మీడియా ఆర్గనైజర్ రవికుమార్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రంగు అంజి, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ శ్రీకాంత్ గోశిక, హుస్సేన్, నవీన్, సెక్షన్ ఇంచార్జ్ రానా చరణ్ , ఉప్పు రమేష్, పాయల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ ఆర్జించిన వాస్తవ లాభాల నుంచి 35 శాతం వాటాను వెంటనే చెల్లించాలి

## - నేడు సింగరేణి సీఅండ్ఎండి ని కలిసి వాటా ప్రకటించమని కోరుతాం - టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి

**సూర్య-గోదావరిఖని:**
సింగరేణి కాలరీస్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఆర్జించిన వాస్తవ లాభాలను ప్రకటించి 35 శాతం వాటాను వెంటనే ప్రకటించి ఆ డబ్బులను కార్మికులకు చెల్లించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఇక్కడి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ప్రతిసారి కార్మికులకు సంబంధించిన లాభాల వాటా చెల్లింపు విషయంలో కొరివి పెడుతూ వస్తుందని ఆరోపించారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లాభాల్లో సంస్థ అభివృద్ధి పేరిట పక్కన పెట్టిన రూ.2,289 కోట్లను ఏం చేశారో కార్మికులకు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల కాలంలో సంస్థకు రూ.15 వేల కోట్ల బకాయిలు ఏర్పడడం జరిగిందని, పేరుకపోయిన బకాయిలను వెంటనే వసూలు చేయాలని కోరారు. సింగరేణి కాలరీస్ లో రాబోయే రోజుల్లో అండర్ గ్రౌండ్ బొగ్గు బావులు మూత పడతాయని, కేంద్ర ప్రభుత్వం నిర్వహించే బొగ్గు గనుల వేలంలో పాల్గొనాలని కాంగ్రెస్ నేతలు చెప్పడంతో కార్మికులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని అన్నారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో ఖర్చు చేయాల్సిన డి.ఎం.ఎఫ్.టీ కి సంబంధించిన రూ.143 కోట్లను 33 జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలల వసతుల కల్పనకు కేటాయించడాన్ని రాజిరెడ్డి తీవ్రంగా వ్యతిరేకించారు. సింగరేణి నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇతర ప్రాంతాల్లో ఖర్చు చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. లాభాల వాటా విషయమై శుక్రవారం సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం ను టీబిజికేఎస్ గౌరవ అధ్యక్షులు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర ఆధ్వర్యంలో యూనియన్ ప్రతినిధులు కలిసి లాభాల వాటా ప్రకటనపై ఒత్తిడి తీసుకు వస్తామని చెప్పారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో టీబీజీకేస్ ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామ్మూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమరయ్య, అధికార ప్రతినిధి పర్లపల్లి రవి కేంద్ర నాయకులు జావిద్ పాష, పానుగ౦టి సత్తయ్య, పొగాకు రమేష్, బొడ్డు రమేష్, బ్రాంచ్ నాయకులు దూట శేషగిరి, పల్లె సురేం దర్, అప్సర్ పాషా, నూతి రాజకుమార్, మహిపతి, కిరణ్, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు బతుకమ్మ కోలల పంపిణీ.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామంలోని కోలాటం బృందాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలే శివప్రసాద్ ఆధ్వర్యంలో వారి సొంత ఖర్చులతో స్థానిక కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా మహిళ కోలాటం బృందాలకు కోలలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి తల్లిదండ్రులు బాల చంద్రమ్మ-ఐలయ్యల జ్ఞాపకార్థం గ్రామంలోని మహిళలందరకి కోలలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.కోలలను పంపిణీ చేసిన శివప్రసాద్ ను మహిళలు, నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడి అశోక్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు ముస్కు మధుకర్, గుడ్ల శ్రీనివాస్, అనుముల రాజిరెడ్డి, బక్కల రామన్న, చీర ఓదెలు, రానవేన రామస్వామి,కూస సతీష్, నోముల కిరణ్,జాల్ల రాజ్ కుమార్, నోముల శ్రీనివాస్, జంగిలి రాజేష్, చీర్లంచ రమేష్, గుడ్ల నరేష్, బండారి సంపత్, గుడ్ల సతీష్, జంగిలి కుమార్ , గాజుల రాజేందర్, జంగిటి రాజయ్య, పోలోజు శ్రీనివాస్, బైరి రాజవీరు, సుంకరి కట్టయ్య,సుంకరి మల్లయ్య , జంగిలి కుమార్, అధిక సంఖ్యలో మహిళా మణులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనము - రైతన్నకు ఆపన్న హస్తము

**సూర్య, ఇల్లందకుంట**



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి రెవెన్యూ గ్రామంలో ముగ్గురు రైతులకు పరిశోధనా కేంద్రాల్లో అభివృద్ధి చేసిన నాణ్యమైన విత్తనాన్ని సరఫరా చేసి, విత్తనోత్పత్తిని గ్రామంలోనే ప్రోత్సహించేందుకు గ్రామగ్రామాన నాణ్యమైన విత్తనం అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు, వంతడుపుల గ్రామాలలో వరి (జేజిఎల్ - 24423) క్షేత్రాలను పరిశీలించి బెరుకులు తీసివేయాలని సూచి%శీ%చారు. పైరులో కొద్దిగా ఆకుముడతను గమనించడం జరిగిందని, ఆకుముడత నివారణ కొరకు కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 2 గ్రాములు 1 లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ పరిశోధన స్థానం కరీంనగర్ ప్రధాన శాస్త్రవేత్త డా. బి. రాంప్రసాద్, శాస్త్రవేత్తలు డా. జి. ఉషారాణి, ఇ. ఉమారాణి,గంగాడి కృష్ణా రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సూర్యనారాయణ, వ్యవసాయ విస్తరణ అధికారిణి మమత, రాకేష్, రైతులు బైరెడ్డి రమణ రెడ్డి, యాళ్ల తిరుపతి రెడ్డి, దేవేందర్ రెడ్డి, శివ, మహేందర్ రెడ్డి, గ్రామానికి చెందిన ఇతర రైతులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హీ సేవ లో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్

**సూర్య జమ్మికుంట**




జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం పారిశుధ్య పనులలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ పాల్గొని శుభ్రపరిచారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తాను పరిసరాలను పరిశుభ్రం ఉంచేలా అనే దృఢ సంకల్పంతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. స్వచ్ఛత వైపు చేసే ప్రతి అడుగు.. భారతదేశాన్ని స్వచ్ఛంగా ఉండడానికి ఉపయోగపడుతానని ప్రతిజ్ఞ చేయాలన్నారు. మున్సిపల్ ఆఫీస్ ప్రక్కన పార్కులో గడ్డి తొలగించి, శుభ్రపరచినారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, సానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్ ,సదానందం , ఈ ఈ శ్రీకాంత్,టీపీఓ శ్రీధర్, టీపీబివో దీపికా, సి అ, వాణి, భాస్కర్, శ్రీనివాస్, కార్మికులు, పలువురు పాల్గొన్నారు.

## 23, 24 తేదీల్లో జేఎన్టీయూ లో పలు పోటీల నిర్వహణ

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీ లోని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం, మై భారత్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 23, 24 తేదీల్లో బ్లాక్ స్థాయి రామగిరి, కమాన్పూర్ మండలాలకు చెందిన యువ క్రీడాకారులకు పలు పోటీలు నిర్వహించనున్నట్లు డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ ఎం వెంకట రాంబాబు, టోర్నీ నిర్వహకులు మహేష్ ప్రకటనలో తెలిపారు. రెండు రోజుల పాటు బాలురకు వాలీబాల్, కబడ్డీ ,400 మీటర్ల రన్నింగ్, షాట్పుట్, షటిల్ బాడ్మింటన్, చెస్, బాలికలకు షటిల్ బాడ్మింటన్, చెస్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. రెండు మండలాలకు చెందిన 15 నుంచి 29 సంవత్సరాల వయస్సు గల బాల బాలికలు పోటీల్లో పాల్గొనేందుకు అర్హులు అని తెలిపారు. ఈ నెల 22వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు రిజిస్ట్రేషన్ చేసుకునే క్రీడాకారులు 9059818383, నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

## క్రీడల్లో గెలుపోటములు సహజం

### - ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి

**సూర్య, సెంటినరీ కాలనీ**



క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాలని ఓసీపీ-1 ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి.రాజశేఖర్ అన్నారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ %ం% గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని సి.ఈ.ఆర్ క్లబ్ నందు ఆర్.జి-3, ఎ.పి.ఎ, భూపాలపల్లి ఏరియాల క్రీడాకారుల మధ్య రీజినల్ స్థాయి క్యారమ్స్, చెస్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను ఓసిపి-1 ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడల్లో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా కంపెనీ స్థాయి, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మన రీజియన్ పేరు నిలబెట్టాలని కోరారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, సీనియర్ పిఓ పి.రాజేశం, గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, స్పోర్ట్స్ అసిస్టెంట్ సూపర్వైజర్ పర్సా శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య, ఇతర నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## వామన్ రావు దంపతుల హత్య సంఘటన స్థలాన్ని పరిశీలించిన సీబీఐ

### - 43 నెలలు తర్వాత...

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన అడ్వకేట్ గట్టు వామన్ రావు-నాగమణి దంపతుల జంట హత్య కేసు సంఘటన స్థలాన్ని గురువారం ఢిల్లీ నుంచి వచ్చిన సీబీఐ అధికారుల బృందం పరిశీలించింది. రామగిరి మండలం కలవచర్ల గ్రామ శివారులోని పెద్దపల్లి-మంథని ఆర్ అండ్ బి రోడ్డుపై 17.02.2022 న వీరి హత్య జరిగింది. దీనిపై 08.08.2025న సుప్రీం కోర్టు ఈ కేసును విచారించాలని సిబిఐ కి అప్పగించింది. దీంతో సీబీఐ అధికారి విపిన్ గేట్ల ఆధ్వర్యంలో విచారణ ప్రారంభం అయింది. దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ హత్య కేసును రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకి అప్పగించింది.అడ్వకేట్ వామన్ రావు- నాగమణి దంపతుల హత్య కేసులో సీబీఐ విచారణ పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుంజపడుగు, రామగిరి మండలం కల్వచర్లలో హత్య జరిగిన ప్రదేశాన్ని సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అధికారులు పరిశీలించి విచారణ చేపట్టారు. హైకోర్టు న్యాయవాదులు గట్టు వామన్‌రావు దంపతుల హత్య కేసులో ఏడుగురు నిందితులు బెయిల్‌పై ఉన్నారు. వామన్‌రావు దంపతుల హత్య కేసులో పలువురి హస్తం ఉందని తండ్రి కిషన్‌రావు ఆరోపణల నేపథ్యంలో సీబీఐ అధికారులు విచారణ ప్రారంభించారు. మంథని కోర్టు ప్రాంగణంలో వామన్ రావు తండ్రి కిషన్ రావు, వామన్ రావు తమ్ముడు చంద్రశేఖర్ నుంచి వివరాలను సీబీఐ అధికారులు సేకరించారు. వీరి వెంట గోదావరిఖని ఏసిపి మడత రమేష్ ఉన్నారు.

## పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 డివిజన్ లోని పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని డిజిఎం (పర్సనల్) పి. అరవింద్ రావు అన్నారు. ఆర్జీ-2 ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు, అన్ని గనుల సంక్షేమాధికారులు, పిట్ ఆఫీస్ అసిస్టెంట్ ల తో సమావేశం నిర్వహించారు. డైరెక్టర్ (పా) నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్ లో చర్చించిన అంశాలను సమావేశంలో వివరించారు. టర్మినల్ బెనిఫిట్స్, డిపెండెంట్ ఎంప్లాయిమెంట్, గైర్హాజరు ఉద్యోగులపై తీసుకోవలసిన క్రమశిక్షణా చర్యలు, ప్రమోషన్స్ . ట్రాన్స్ఫర్స్, ఈ.పి.ఆర్ అప్డేషన్స్, కాంట్రాక్ట్ ఉద్యోగుల బ్యాంక్ అకౌంట్స్ తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. పర్సనల్ విభాగం అధికారులు, సంక్షేమాధికారులు మరియు సంక్షేమ విభాగం సిబ్బంది చిత్తశుద్ధితో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి.వై.పి.యం లు వేణుగోపాల్, వంశీ, సీనియర్ పి.ఓ ఎస్.సాధన్, సంక్షేమాధికారులు సాయి క్రిష్ణ, అజీజ్, నరేష్, అన్ని గనుల పీఓఏ లు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత కు అవమానం సరికాదు

### - అంబేద్కర్, పూలే విగ్రహాలకు పాలాభిషేకం

### - టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలం లోని పెంచికల్‌పేట గ్రామ ంలో ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత బడుగు జీవుల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా ఆయన విగ్రహానికి జరిగిన అవమానం అత్యంత హేయమైన చర్యను తెలంగాణ బొగ్గు కార్మిక సంఘం పక్షాన రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజి రెడ్డి ఖండించారు. రామగిరి మండల కేంద్రంలోని కోల్ కారిడార్ చౌరస్తాలో అంబేద్కర్ పూలే విగ్రహాలకు ఆర్జీ-3 ఉపాధ్యక్షుడు నాగేల్లి సాంబయ్య, టిఆర్ఎస్ నాయకులు కుమార్ యాదవ్ తో కలిసి పాలాభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి వందన సమర్పణ చేశారు. అనంతరం రాజు రెడ్డి మాట్లాడుతూ 15వ తేదీన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా పుట్ట మధు, స్థానిక నాయకత్వం ఆధ్వర్యంలో విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంలో రాత్రికి రాత్రి దొంగతనంగా అంబేద్కర్ అవమానించే రీతిలో ముసుగును తొలగించారని ఇది పూర్తిగా ఆయనకు జరిగిన అవమానం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కార్మిక సంఘం డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పింగళి సంపత్ రెడ్డి, సెంట్రల్ కమిటీ నాయకులు కేశవరావు, దేవ శ్రీనివాస్, ఇసంపల్లి రమేష్, పాశం శ్రీనివాసరెడ్డి , ఎండి.షరీఫ్, దాసరి మల్లేష్ ,సుద్దాల తిరుపతి ,గిటుకు శ్రీనివాస్, భాగం పూర్ణాకర్, వీరగోని సంతోష్ గౌడ్, దేవరకొండ తిరుపతి, అల్లం తిరుపతి ,వేగోళం శ్రీనివాస్ గౌడ్, మాలోతు జగన్ నాయక్, బుద్దే ఉదయ్, మోట పోతుల ప్రదీప్ గౌడ్, దద్దెల చంద్రశేఖర్, సంధి శ్రీనివాసరెడ్డి, గాండ్ల సతీష్, రాఘవరెడ్డి, ఏం రమేష్, చారి, రాజమౌళి, నర్సింగ్ రావు, సురభి సందీప్, సందీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ సిపిఆర్ శిక్షణ పొందాలి

**సూర్య,రాయికల్**

పట్టణంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ-యువకులకు ఉపాధి కల్పించే ఉద్దేశ్యంతో టైలరింగ్, ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, హోమ్ ఎయిడ్ హెల్త్ కోర్సులు ఉచితంగా అందిస్తున్నారు. ఈ శిక్షణలో భాగంగా కరీంనగర్ నగునూర్ ప్రతిమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ఆసుపత్రికి చెందిన ప్రముఖ అనస్తీషియా నిపుణులు డాక్టర్ మహేందర్ రెడ్డి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..."సడెన్ కార్డియాక్ అరెస్ట్ వచ్చినప్పుడు సిపీఆర్ (కార్డియో పల్మోనరీ రిససిటేషన్) చాలా కీలకమని, అత్య



వసర సమయాల్లో వైద్య సాయం అందేలోపే మన చుట్టూ ఉన్నవారు సిపీఆర్ చేయగలిగితే ప్రాణాలను కాపాడే అవకాశం ఎక్కువగా ఉంటుందని అందుకే ప్రతి ఒక్కరూ ఈ నైపుణ్యం నేర్చుకోవాలి" అని పిలుపునిచ్చారు. శిక్షణార్థులకు సిపీఆర్ పద్ధతి ప్రదర్శన చేశారు. మానికిన్ సహాయంతో ఛాతీపై ఒత్తిడి చేయడం,శ్వాసనాళాలను సక్రమంగా క్లియర్ చేయడం,మౌత్-టు-మౌత్ రెస్క్యూ బ్రీతింగ్ వంటి ముఖ్యమైన దశలను ప్రత్యక్షంగా వివరించారు. పాల్గొన్న యువతకు స్వయంగా ప్రాక్టీస్ చేసే అవకాశం కల్పించి, సందేహాలను నివృత్తి చేశారు. సిపీఆర్ తో పాటు అత్యవసర పరిస్థితుల్లో పాటించాల్సిన ప్రాథమిక ఆరోగ్య జాగ్రత్తలు,సాధారణ గాయాల సమయంలో వెంటనే తీసుకోవాల్సిన చర్యలు,రక్తస్రావం ఆపే పద్ధతుల గురించి కూడా ఆయన సూచనలు ఇచ్చారు. ఆరోగ్యం,ప్రాణరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర సమాజానికి అత్యంత అవసరమని ఆయన ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిమ ఫౌండేషన్ మేనేజర్ వంగ గీతారెడ్డి, ప్రతినిధులు రఘుపతి,శ్యామల,జీఎంఆర్ ఫౌండేషన్ ప్రిన్సిపల్ మహేష్, శిక్షకులు ప్రమోద్, నాగేంధర్, చిరంజీవి,కృష్ణవేణి, శిక్షణార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామస్థాయి జన సురక్ష ఆర్థిక చేరిక కార్యక్రమం

## - యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో...

**సూర్య బోయినపల్లి**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గురువారం రోజున ఎంపీడీవో కార్యాలయంలో గ్రామస్థాయి జనసురక్ష, ఆర్థిక అక్షరాస్యత జాగురత వారోత్సవాలను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలంగాణ డిప్యూటీ జోనల్ హెడ్ అరవింద్ కుమార్,కరీంనగర్ రీజినల్ హెడ్ అపర్ణ రెడ్డి, డిప్యూటీ రీజినల్ హెడ్ సురేష్, ఎంపీడీవో బీమా జయశీల, ఏపిఎం జయసుధ పాల్గొన్నారు. యుబిఐ బోయిన్పల్లి శాఖ మేనేజర్ జీడిపల్లి మహేందర్ వీరిని సాదరంగా ఆహ్వానించారు. డిప్యూటీ జోనల్ హెడ్ అరవింద్ కుమార్ జన సురక్ష స్కీములు అయినటువంటి ప్రధాన



మంత్రి సురక్ష బీమా యోజన, జీవన్ జ్యోతి బీమా యోజన,అటల్ పెన్షన్ యోజన, జనదన్ ఖాతాల గురించి వివరించడం జరిగింది. యూబిఐ కరీంనగర్ రీజినల్ హెడ్ అపర్ణ రెడ్డి మాట్లాడుతూ ఈ స్కీములను ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. డిప్యూటీ రీజినల్ హెడ్ సురేష్ ఆర్థిక నేరాల గురించి వివరించడం జరిగింది. ఎంపీడీవో భీమా జయశీల ఆర్థిక అక్షరాస్యత ఆర్థిక క్రమశిక్షణ గురించి వివరించారు దీనిని ప్రతి ఒక్క పౌరుడు తమ బాధ్యతగా పాటించాలని సూచించారు. డిఆర్డిఓ ఏపీఎం జయసుధ మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళా సంఘ సభ్యురాలు తప్పకుండా నమోదు చేయించుకోవాలని ఆర్థిక కంగా అభివృద్ధి చెందాలని సూచించడం జరిగింది. ఈ స్కీములో లబ్ధి పొందినటువంటి ఉయ్యాల తేజస్వి తడగొండ 2 లక్షలు, కట్ట వీరమ్మ తడగొండ 2 లక్షలు, కందుల విజయ దుంద్రపల్లికి 32 లక్షల ఇన్సూరెన్స్ చెల్లింపు పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూబిఐ మేనేజర్ మహేందర్ సిబ్బంది అశోక్, శశి, సిద్ధూ, శ్రీధర్, బిజినెస్ కరస్పాండెంట్లలు రవి,రాము, మహేందర్, రాజు, పృథ్వీరాజు, సీసీలు శ్రీనివాస్, వనజ, వివోఏలు ఖాతాదారులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలను గురువారం రోజున గ్రామస్తుల ఆధ్వర్యంలో



గ్రామ మాజీ సర్పంచ్ భీమరాజు కళ్యాణి-కనకరాజు,ఉమ్మడి కరీంనగర్ జిల్లా శ్రీధర్ బాబు యువసేన అధ్యక్షులు బీమరాజు కనకరాజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కనకరాజు మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడుతూ ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్న ఆది శ్రీనివాస్ వేములవాడ రాజ రాజేశ్వర స్వామి ఆశీస్సులతో మునుముందు మరెన్నో ఉన్నతమైన పదవులు చేపట్టి నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండేలా ఆ భగవంతుని కృపా కటాక్షములు ఆయనపై ఉండాలని అన్నారు. గ్రామానికి సీసీ రోడ్లు మంజూరు చేసి అలాగే మహిళా సంఘ భవన నిర్మాణానికి కృషి చేసిన ఆది శ్రీనివాసకు గ్రామం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిప్పని గంగన్న, తిప్పని పోశెట్టి, చింతం ముత్తయ్య, దుమ్మ నర్సయ్య, ముదిగంపెల్లి రాములు, బాబు, తిప్పని శంకర్, బొడ్డు దేవమల్లు, కన్నం రాజయ్య పత్తిపాక దేవయ్య, పోతారాజు దేవయ్య, రాజూరి నరసింహ చారి, చెన్నవేణి బాబు, చింతం వెంకటి, కాయతి రాజు, దుమ్మ రాజు, దుమ్మ శంకర్, ముదిగంపెల్లి బాబు బీమరాజు ఆనందం, గుడిసె శేఖర్ హన్మాంతరెడ్డి, మెరుగు అరుణ్ తేజ, తిప్పని జాలెందర్ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## జిపిఎఫ్ ప్రతిపాదనలు నేరుగా జెడ్పిలోనే స్వీకరించాలి

**సూర్య జగిత్యాల టౌన్**

జగిత్యాల జిల్లాలోని జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల జెడ్పి జిపిఎఫ్ సంబంధించిన పార్ట్ ఫైనల్, ఫైనల్ పేమెంట్, మిస్సింగ్ క్రెడిట్ వంటి జిపిఎఫ్ సంబంధించిన అన్ని ప్రతిపాదనలు గతంలో మాదిరిగానే



నేరుగా జిల్లా పరిషత్ కార్యాలయంలో స్వీకరించాలని టిఆర్టిఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు తుంగూరి సురేష ,ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్ లు జెడ్పి డిప్యూటీ సీఈవో పల్లికొండ నరేష్ ను జెడ్పి కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించి కోరడం జరిగింది. జిల్లా పరిషత్ యాజమాన్యం కింద పని చేస్తున్న అందరి ఉపాధ్యాయుల జిపిఎఫ్ ప్రతిపాదనలను జిల్లా విద్యాధికారి ద్వారా సమర్పించాలని కోరడం వల్ల ఉపాధ్యాయులకు తీవ్ర జాప్యం జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రధానోపాధ్యాయులకు, మండల విద్యాధికారులకు అందించిన అధికారాల మేరకు నేరుగా వారే జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో సమర్పించవచ్చునని గతంలో కూడా ఈ విధానం కొనసాగిందని తెలిపారు. ప్రస్తుతం కూడా అదే విధంగా జిపిఎఫ్ ప్రతిపాదనలను అన్నింటిని ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారుల నుంచి స్వీకరించే విధంగా చర్యలు చేపట్టాలని కోరడం జరిగింది. ఇట్టి విషయం సానుకూలంగా పరిశీలించి తగు చర్యలు చేపడతామని డిప్యూటీ సీఈఓ నరేష్ టిఆర్టిఎఫ్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు గుర్రం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు వి.లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం

**సూర్య పెగడపల్లి**

స్వచ్ఛత నాణ్యమైన విత్తనాలు రైతన్నకు నేస్తంలా పనిచేస్తాయని మండల వ్యవసాయాధికారి శ్రీకాంత్ పేర్కొన్నారు. మండలంలోని ఐతు పల్లి గ్రామంలో గురువారం నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తంలో కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, పరిశోధన కేంద్రం నుంచి శాస్త్రవేత్తలు, రైతు వరి



పంటలు సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు శాస్త్రవేత్తలు పలు సూచనలు చేసి, తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు సుమలత, రామకృష్ణ, ఏఈఓలు పవన్, సరోజిని, రైతు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను సందర్శించిన శాస్త్రవేత్తలు డా. రామకృష్ణ డా. సుమలత

**- నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమం**

**సూర్య మల్యాల**



నాణ్యమైన విత్తనం రైతులకు నేస్తం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ముత్యంపేట గ్రామంలో గురువారం అగ్రికల్చర్ యూనివర్సిటీ అందించిన వరి విత్తనాలు (JGL 24423) పంట పొలాలను ప్రాంతీయ పరిశోధన స్థానం, జగిత్యాల శాస్త్రవేత్తలు డా.రామకృష్ణ, డా.సుమలత క్షేత్ర స్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా వరి విత్తనోత్పత్తి చేసేటపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,మెళకువలు గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే.చంద్ర దీపక్,AEO ఏఈఓలు ఎన్ కారుణ్య కుమార్, ఏ మంజుల, కే శ్రీనివాస్, E శ్రీనివాస్ ,రైతులు కొమ్ముల కమలాకర్ రెడ్డి, డబ్బు గోవర్ధన్ రెడ్డి, కొమ్ముల సుదర్శన్ రెడ్డి, రమణారెడ్డి, బాపూరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో... ఆత్మ హత్యల నివారణకు విద్యార్థులకు అవగాహన

**- విద్యార్థులకు అవగాహన కల్పించిన ప్రముఖ సైకాలజిస్ట్ కే. పున్నం చందర్**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో ప్రపంచ ఆత్మహత్యల నివారణ పై విద్యార్థులకు ప్రముఖ సైకాలజిస్ట్ పున్నం చందర్ అవగాహన కల్పించారు. సమాజంలో ఆత్మహత్యల నివారణ ఆలోచన ధోరణి విద్యార్థి దశలోనే తీసుకునే నిర్ణయాలు, బంగారు భవిష్యత్తుకు ఎలా ఉండాలో, పిల్లల్లో మార్పులు చదువుపై ఏకాగ్రత,తల్లిదండ్రులతో, సోదరులతో, ఉపాధ్యాయులతో,రిజల్ట్ పై, అసంతృప్తి ధోరణి తదితర విషయాలపట్ల ఉదాహరణలతో సహా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వి విజయలక్ష్మి టిపిఏ సిరిసిల్ల వైస్ ప్రెసిడెంట్ సైకాలజిస్ట్ ఈశ్వర్, వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్ అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## సారంగాపూర్ పీహెచ్‌సీలో స్పెషలిస్ట్ క్యాంపులు

**సూర్య సారంగాపూర్**

సారంగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారి శ్వాశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక నిపుణులు వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు మండల వైద్యాధికారిణి రాధారెడ్డి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యధికారి ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుండి 2 వరకు జిల్లా వ్యాప్తంగా స్పెషలిస్ట్ క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా సారంగాపూర్ మండల పీహెచ్‌సీలో సెప్టెంబర్ 19న, 27న, అక్టోబర్ 1న మూడు రోజులపాటు స్పెషలిస్ట్ క్యాంపులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బీపీ, షుగర్, వ్యాధి మానసిక ఇబ్బందులు, ఏ ఇతర సమస్యలు ఉన్నా క్యాంపులను వినియోగించుకావాలని అన్నారు. సారంగాపూర్, బీర్పూర్ మండలంలోని గ్రామల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య సదుపాయాలు వినియోగించుకోవాలని వైద్యధికారి డాక్టర్ రాధా రెడ్డి సూచించారు.

## అసంపూర్తిగా ఉన్న నూతన గ్రామపంచాయతీ భవనాన్ని పూర్తి చేయాలని ఎంపీడీవో కి వినతి పత్రం

**సూర్య ఎండపల్లి**

మండలంలోని గుల్లకోట గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి గ్రామస్తులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతూ సామా



జిక సేవకురాలు బెత్తపు శ్రీజ లక్ష్మీరాజం గురువారం మండల ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పరిపాలనకు దిక్సూచిగా ఉన్న ప్రస్తుత గ్రామపంచాయతీ భవనం శిథిలావస్థకు చేరీ ఎప్పుడు పడిపోతుందో తెలియని పరిస్థితి ఉందని, తెలంగాణ ప్రభుత్వం గతంలో నూతన పంచాయతీ భవనాన్ని మంజూరు చేసినా దాని నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయని, ఇప్పటికే మండలములోని పలు గ్రామాలలో పంచాయతీలకు నూతన భవన నిర్మాణాలు పూర్తయినా గుల్లకోటలో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని ఇప్పటికైనా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని పంచాయతీ భవనం పూర్తి చేసి గ్రామస్తులకు అందుబాటులో తీసుకురావాలని,గ్రామంలోని అంతర్గత రోడ్లు మరమ్మతులు చేయాలని కోరారు.

# నిరుపేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు

## - ఆరోగ్యశ్రీతో పాటు వైద్య ఖర్చులను కవర్ చేయడానికి ఎల్‌ఓసి ఇస్తున్నాం
## - రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**

నిరుపేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేయడం జరుగుతుందని రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఇక్కడి పాలకుర్తి మండలం బసంత్ నగర్‌లోని వర్కర్స్ క్లబ్ ఆవరణలో మక్కాన్ సింగ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని ఆయన సతీమణి మనాలి ఠాకూర్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే సంచార చేపల విక్రయ వాహానాన్ని సైతం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా సుపరిపాలన కొనసాగించడం జరుగుతుందని వివరించారు.



కార్మిక కుటుంబాలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇక్కడ వ్యాధులను గుర్తించి మెరుగైన వైద్య సేవల కోసం అవసరమైతే హైదరాబాద్ ఆస్పత్రికి పంపిస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. నిష్ణాతులైన డాక్టర్లు అందుబాటులో ఉన్నారని, పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించడం జరుగుతుందని చెప్పారు. ఆరోగ్యశ్రీతో పాటు వైద్య ఖర్చులను కవర్ చేయడానికి ఎల్‌ఓసిని కూడా రాష్ట్ర ప్రభుత్వం అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఈ శిబిరంలో వివిధ గ్రామాలకు చెందిన సుమారు 200 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్, పాక్స్ చైర్మన్ బయ్యపు మనోహర్ రెడ్డి, వైద్యులు క్యాస శ్రీనివాస్, బి.మోహన్ రావు, లక్ష్మి వాణి, నాగిరెడ్డి, అనీష్ పబ్బా,రాజశేఖర్ రెడ్డి, నాగరాజు, రాజీవ్, గోపికాంత్ తదితరులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## సింగరేణి గ్లోబల్ విస్తరణ ప్రాజెక్టులకు

# స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారం

**- ముంబాయిలో ఎస్.బి.ఐ చైర్మన్ శ్రీనివాసులు శెట్టితో సింగరేణి సీఎండీ నేనావత్ బలరాం భేటీ**
**- సింగరేణి విస్తరణ ప్రాజెక్టులకు తక్కువ వడ్డీకి లోన్లు ఇవ్వాలని కోరిన సీఎండీ నేనావత్ బలరాం**
**- సింగరేణి అభివృద్ధి ప్రాజెక్టుల్లో పాలుపంచుకుంటామన్న ఎస్.బి.ఐ చైర్మన్ శ్రీనివాసులు శెట్టి**
**- దశాబ్దాలుగా సింగరేణికి లీడ్ బ్యాంక్‌గా వ్యవహరిస్తున్న ఎస్బీఐ**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి గ్లోబల్ పేరుతో దేశ విదేశాల్లో చేపట్టే ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సాయం చేయడానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన సంసిద్ధత తెలియజేసింది. సింగరేణి సీఎండీ నేనావత్ బలరాం నాయక్ గురువారం ముంబయిలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ప్రధాన కార్యాలయంలో ఆ సంస్థ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి, డిప్యూటీ ఎండీ సత్యేంద్ర కుమార్ సింగ్, సీజీఎం శైలేష్ ఉన్నితన్‌లతో ప్రత్యేకంగా సమావేశమై ఈ అంశంపై చర్చించారు. "సింగరేణి సంస్థ త్వరలోనే దేశ విదేశాల్లో కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశించబోతోంది. ఇప్పటికే సింగరేణి సంస్థకు కర్ణాటకలో బంగారం, రాగి ఖనిజాల అన్వేషణకు లైసెన్స్ లభించింది. దేశ విదేశాల్లో కీలక ఖనిజ అన్వేషణ ఉత్పత్తి కోసం ఒక ప్రైవేటు ఏజెన్సీ ద్వారా అధ్యయనం జరుపుతోంది. కేంద్ర ప్రభుత్వం కీలక ఖనిజ రంగానికి సంబంధించి అందిస్తున్న రాయితీలను వినియోగించుకుంటూ దేశంలో కూడా పెద్ద ఎత్తున కీలక ఖనిజ ఉత్పత్తికి పూనుకోవాలని నిర్ణయించింది. అలాగే పంప్డ్



స్టోరేజ్ ప్లాంట్లు, 5 వేల మెగావాట్ల సోలార్, థర్మల్ ప్లాంట్లు, గ్రీన్ హైడ్రోజన్, మిథనాల్ ప్లాంట్లను కూడా ఏర్పాటు చేయాలని భావిస్తోంది" అని సీఎండీ నేనావత్ బలరాం నాయక్ వివరించారు. ఈ నేపథ్యంలో సింగరేణి సంస్థ త్వరలో చేపట్టనున్న భారీ ప్రాజెక్టులకు తక్కువ వడ్డీకి ఆర్థిక సహకారం అందించాలని కోరారు. దీనిపై ఎస్.బి.ఐ చైర్మన్ శ్రీనివాసులు శెట్టి సానుకూలంగా స్పందించారు. సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తిగా సహకరిస్తామన్నారు. ఇప్పటికే సింగరేణికి ప్రధాన ఆర్థిక లావాదేవీల (లీడ్) బ్యాంక్‌గాను సేవలు అందిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేస్తూ సింగరేణి అంతర్జాతీయ స్థాయి మైనింగ్ సంస్థగా తన సత్తా చాటాలని ఆకాంక్షించారు. దశాబ్దాల కాలంగా ఎస్బీఐ సంస్థ సింగరేణి తో మంచి అనుబంధం కలిగి ఉందన్నారు.

**- ఎస్.బి.ఐతో దశాబ్దాల బంధం**

సింగరేణి సంస్థ దశాబ్దాల కాలంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ద్వారానే పెద్ద ఎత్తున తన ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తోంది. సింగరేణిలో ఉన్న 75 శాతం కార్మికులకు ఎస్.బి.ఐ లోనే ఖాతాలు ఉన్నాయి. అలాగే సింగరేణి ఉద్యోగుల కోసం ఎస్బీఐ సంస్థ ద్వారా కోటి రూపాయల ఉచిత ప్రమాద బీమా సదుపాయాన్ని వర్తింపజేయడం కూడా జరిగింది. ఈ నేపథ్యంలోనే భవిష్యత్ విస్తరణ ప్రాజెక్టులలోనూ భాగస్వాములు కావాల్సిందిగా, సహకారం అందించాల్సిందిగా కోరుతూ సీఎండీ నేనావత్ బలరాం నాయక్ ఎస్.బి.ఐ ఉన్నతాధికారులను కోరగా వారు సానుకూలంగా స్పందించారు.

## సమాజ్ వాది పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం

**- పిడిఏ వర్గాలే అసలైన తెలంగాణకు బలం సమాజ్ వాది పార్టీ**

**సూర్య కోరుట్ల టౌన్**

సమాజ్ వాది పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పిడిఏ యాత్రపై విస్తృతంగా చర్చ జరిగింది.రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ పిడిఏ యాత్ర ద్వారా తెలంగాణలో వెనుకబడిన వర్గాల ప్రజల హక్కులను సాధిస్తాం ఇది పేదలు,మధ్యతరగతి రైతులు, నిరుద్యోగ యువత భవిష్యత్తును రక్షించే పోరాటం తెలంగాణ సాధన తర్వాత నిజమైన సామాజిక న్యాయం,సమానత్వం,అభివృద్ధి ఇంకా దూరంగానే ఉన్నాయి.అక్టోబర్ నెలలో హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో పిడిఏ యాత్ర చేపట్టి ప్రజలకు ప్రత్యామ్నాయ రాజకీయాల బాట చూపుతాం. సమాజంలో వెనుకబడిన వర్గాల శక్తినే తెలంగాణ అసలైన బలం అని ఈ యాత్ర ద్వారా చాటుతాం అన్నారు.రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ సింహాద్రి మాట్లాడుతూ రాష్ట్రం వచ్చినా కూడా పేదలు,రైతులు,దళితులు,మైనారిటీలు, వెనుకబడిన వర్గాల పరిస్థితి మారలేదు పాలక ప్రతిపక్ష పార్టీలు ప్రజా సమస్యలను మరిచి స్వార్థ ప్రయోజనాలకే పరిమితమయ్యాయి ప్రజా సమస్యలను విస్మరించాయి. తెలంగాణలో సమాజిక న్యాయం కోసం సమాజ్ వాది పార్టీ పోరాటం కొనసాగిస్తుంది. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పిడిఏ యాత్ర చేపడుతాం అని ఆయన అన్నారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు శ్రీహరి ముదిరాజ్,మహమ్మద్ మీర్జా బేగ్,బోనాల విజయకుమార్,మహమ్మద్ రిజ్వాన్ హుస్సేన్,మహమ్మద్ వాజిద్ సిద్ధికి,జానంపేట రాములు,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## యువత గొప్ప లక్ష్యాన్ని ఎంచుకోవాలి

**- బిజెపి నాయకులు డాక్టర్ రఘు**

**సూర్య మెట్‌పల్లి**



ఈ తరం యువత గొప్ప లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు కోరారు. పట్టణంలోని ఐక్యా మైండ్స్ ఇన్స్టిట్యూట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దేశ ప్రధాని నరేంద్రమోడీ జన్మదిన వేడుకలలో రఘు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ. నరేంద్ర మోడీ చాయ్ వాలా నుండి దేశ ప్రధానిగా ఎదిగిన తీరు యువతకు ఆదర్శమని. భారతదేశాన్నీ ప్రపంచ పటంలో సమున్నతంగా తీర్చిదిద్దే ప్రధాని మోడీ స్ఫూర్తితో యువత గొప్ప లక్ష్యాలు ఏర్పరచుకొని వాటిని చేరుకోవాలని కోరారు, నైపుణ్య శిక్షణతో ముందుకు సాగాలని, యువత,విద్యార్థులకు మంచి పనులు చేసే విషయంలో పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ముందుంటారని అందుకు నిదర్శనమే నవోదయ,కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటుకు కృషి చేయడమే అని కొనియాడారు. అనంతరం విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్,ఇంటర్వ్యూ స్కిల్స్ పుస్తకాలను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఐక్య మైండ్స్ సీఈవో యాసీన్,మేనేజింగ్ డైరెక్టర్ బిస్మిల్లా యాసిన్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తిలో గురువారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో కళాశాల విద్యార్థులు అందరు రంగురంగుల పువ్వులను పేర్చి, అందమైన బతుకమ్మలను తయారుచేసారు.ప్రకృతిని ఆరాధించే పండుగ బతుకమ్మ.అందంగా సాంప్రదాయ వస్త్రధారణలో అందాల బతుకమ్మలను పేర్చుకొని తీసుకువచ్చి బతుకమ్మ పాటలు పాడుతూ ఘనంగా బతుకమ్మ పండుగ నిర్వహించారు.మున్సిపల్ ఎక్స్ చైర్మన్ అడవాల జ్యోతి ముఖ్యఅతిథిగా విచ్చేసి కళాశాల విద్యార్థులతో అధ్యాపకులతో బతుకమ్మ ఆడారు. కళాశాల ప్రిన్సిపల్ కే. రామకృష్ణ మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను అద్దంపట్టే బతుకమ్మ పండుగ నిర్వహించడం ఆనందదాయకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో డా.వాసవి, చంద్రయ్య,రహీమ్,సంగీతరిణి, డా.శ్రీలత,సుజాత,నీరజ,రాంచందర్,మల్లికార్జున్,సునీత, జ్యోత్స్న, జమున, సత్యం అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## "డంపింగ్ యార్డ్" తరలించి "కాపాడండి"

**- "శునకాలు" కరిచినా "కనికరించరా"?**
**- గ్రామపంచాయతీ ముందు మహిళల నిరసన**

**సూర్య రామడుగు**




మా గ్రామంలో డంపింగ్ యార్డ్ మరోచోటకు తరలించి శునకాల బాధనుండి కాపాడండిఅంటూ ఆ గ్రామస్తులు చేతులెత్తి వేడుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామంలో రాక పతి గుట్ట వద్దడంపు యార్డును మరో చోటుకు తరలించి (శునకాలు) కుక్కల నుండి తమను రక్షించాలంటూ చెత్తను తరలిస్తున్న ట్రాక్టర్లు గ్రామపంచాయతీ ముందు అడ్డుగా ఉండి మహిళలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూడంపింగ్ యార్డ్ కుక్కలకుఆవాసంగా నిలిచాయని దీంతో కాలనీలో ఉండే ప్రజలపై దాడులు చేసి కరుస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు. గత కొద్ది రోజులుగా కుక్కలు గ్రామంలో విచ్చలవిధిగా తిరుగుతూ గత కొద్ది రోజుల క్రితం పలువురుపై దాడి చేసి గాయపరిచాయని అంతేకాకుండా కొన్ని మూగజీవులు కూడా దాడిలో మరణించాయని వాపోయారుఈ విజయంపై అధికారులకు తెలిపిన కనీసం పట్టించుకోవడంలేదని నిరసన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డంపు యార్డును మరొకచోటకు తరలించి కుక్కల బారి నుండి కాపాడాలని కోరుతున్నారు.

# ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలకు రూ.65 వేల విలువైన ఫ్రిడ్జ్ వితరణ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఇఫ్కోకిసాన్ ఫైనాన్స్ సంస్థ వారు కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు రూ.65 వేల విలువైన ఫ్రిడ్జ్ ని (చల్లని నీటి యంత్రాన్ని) అందించారు. ఇఫ్కో కిసాన్ ఫైనాన్స్ సంస్థ ఏరియా మేనేజర్ పెండ్లి సతీష్ రెడ్డి, మేనేజర్ కూస రంజిత్ రెడ్డి మాజీ ఎంపీటీసీ సభ్యులు కదురు మానస సతీష్ రెడ్డిలతో కలిసి ఫ్రిడ్జ్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్యకు అందజేశారు. ఊషన్నపల్లికి చెందిన మాజీ ఎంపిటిసి సభ్యులు కదులు మానస సతీష్ రెడ్డి, ఇఫ్కో కిసాన్ ఫైనాన్స్ సంస్థ యాజమాన్యంతో మాట్లాడి పాఠశాలకు ఈ ఫ్రిడ్జ్ ఇప్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య పాఠశాల పిల్లల ప్రయోజనం కోసం ఏదైనా



సహాయం చేయాలని కోరగా, దానికి స్పందించిన మాజీ ఎంపీటీసీ సభ్యులు కదురు మానస సతీష్ రెడ్డి, గురువారం ఊషన్నపల్లి పాఠశాలకు రూ.65 వేల విలువైన ఫ్రిడ్జ్ ను ఇప్పించారు. అడగగానే ఫ్రిడ్జ్ (చల్లని నీటి యంత్రం)ని పిల్లల ప్రయోజనం కోసం పాఠశాలకు ఇప్పించిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు కదురు మానస సతీష్ రెడ్డి, ఇఫ్కో కిసాన్ ఫైనాన్స్ సంస్థ యజమానులు పెండ్లి సతీష్ రెడ్డి, కూస రంజిత్ రెడ్డిలకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య కృతజ్ఞతలు తెలియజేశారు. ఊషన్నపల్లి పాఠశాల అభివృద్ధికి, పిల్లల సర్వతోముఖాభివృద్ధికి దాతలు, నాయకులు, వ్యాపారవేత్తలు, ఉద్యోగులు, ప్రజలు, స్పందించి వస్తు రూపేనా, డబ్బు రూపేనా విరివిగా విరాళాలు అందించాలని ఈర్ల సమ్మయ్య కోరారు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో కిసాన్ ఫైనాన్స్ సంస్థ ప్రతినిధులు పెండ్లి సతీష్ రెడ్డి, కూస రంజిత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు కదురు మానస సతీష్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు సురేష్ కుమార్, మాజీ వార్డు సభ్యులు ఆవుల తిరుపతి, కాంగ్రెస్ నాయకులు కూస సతీష్, ముస్కు సంపత్ రెడ్డి, పెండ్లి సాయికిరణ్, పైడిపల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చికుక్క స్వైర విహారం

## - 60 మందికి గాయాలు

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గురువారం రాత్రి పిచ్చికుక్క స్వైర విహారం చేయడంతో 60 మంది తీవ్రంగా గాయపడ్డారు. సిరిసిల్ల పట్టణంలోని ఇందిరా నగర్ లో నుండి బి వై నగర్ జండా చౌరస్తా వరకు రోడ్డుపై వెళ్తున్న వారిపై పిచ్చికుక్క దాడి చేసింది. పలువురు వృద్ధులు,పాదచారులు, పిల్లలను పిచ్చికుక్క కరవడంతో తీవ్రంగా గాయపడ్డారు. సాయంత్రం 6 గంటలకు మొదలైన పిచ్చికుక్క స్వైర విహారం రాత్రి 9 గంటల వరకు కొనసాగింది. పిచ్చికుక్క దాడిలో గాయపడిన బాధితులు పెద్ద సంఖ్యలో సిరిసిల్ల ప్రధాన ఆసుపత్రికి చేరుకోవడంతో బాధితులతో ఆసుపత్రికి పోయింది. బాధితులను కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ తోపాటు సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య, సంగీతం శ్రీనివాసులు పరామర్శించారు. కాగా సిరిసిల్ల పట్టణంలో వీధి కుక్కల నియంత్రణపై చర్యలు చేపట్టని మున్సిపల్ అధికారులపై బాధితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఇండోర్ క్రీడల కోర్టులను ప్రారంభించిన ప్రిన్సిపాల్

**సూర్య, సెంటినరీ కాలనీ**

మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలోని క్రీడాకారులకు యాజమాన్యం ఇండోర్ గేమ్స్ ఆధునిక సౌకర్యాలు కల్పించి క్రీడాకారులను ప్రోత్సహిస్తుంది. ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన ఇండోర్ క్రీడల కోర్టులను గురు వారం ప్రిన్సిపాల్ బులుసు విష్ణువర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటి సారి మంథని కళాశాలను సందర్శించిన సమయంలో కళాశాల విద్యార్థులు ఇండోర్ క్రీడలను ఆధునికరించాలని అభ్యర్థించారు. స్పందించిన విసి తక్షణమే నిధులను మంజూరు చేశారు. మూడు లక్షల రూపాయలతో సింథటిక్ రబ్బర్ మ్యాట్లతో మూడు షటిల్ బాడ్మింటన్ కోర్టులు, రెండు లక్షల రూపాయలతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన రబ్బర్ కబడ్డీ మ్యాట్లు, అలాగే టేబుల్ టెన్నిస్ కు మ్యాట్లు మంజూరు చేశారు. దీనికి తోడు నాలుగు క్యారమ్ బోర్డులు, పది చెస్ బోర్డులతో అన్ని క్రీడలను ఒకే చోట ఏర్పాటు చేసే విధంగా ప్రిన్సిపాల్ పెద్ద ఇండోర్ షెడ్ ను కేటాయించారు. రాత్రి వేళలోను ఆడుకునేలా చక్కటి ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఆధునీకరించిన ఇండోర్ గేమ్స్ ను విద్యార్థులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి సిహెచ్.సుమన్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ విజయ్ పాల్, ఫిజికల్ డైరెక్టర్లు పింగళి కృష్ణారెడ్డి, జి. సునీల్ కుమార్, ఏఇఇ ప్రభాకర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ హుండీ ఆదాయం 1.21 కోట్లు

**సూర్య, వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఉండి ఆదాయాన్ని గురువారం లెక్కింపు నిర్వహించారు. ఈ హుండీ లెక్కింపులో నగదు రూ. 1,21, 70,150, మిశ్రమ బంగారం 064 గ్రాముల 900 మిల్లీ గ్రాములు, మిశ్రమ వెండి 7 కిలోల 300 గ్రాములు వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి ఎల్ రమాదేవి పేర్కొన్నారు. ఈ హుండీ లెక్కింపులో ఏసీ కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, శివరామకృష్ణ భజన మండలి పాల్గొన్నారు. ఎస్పీఎఫ్, హోమ్ గార్డు అవుట్సోర్సింగ్ సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూసారు.

## వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య పెగడపల్లి**

ప్రత్యేక ఆరోగ్య వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి అన్నారు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, ఏఎంసి చైర్మన్ మాట్లాడుతూ నేటి నుంచి ఈనెల 26 తారీకు వరకు నిర్వహిస్తున్న ఉచిత ప్రత్యేక ఆరోగ్య వైద్య శిబిరాలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఈ వైద్య శిబిరాలలో అన్ని వ్యాధులకు పరీక్షలు చేసి మందులు ఉచితంగా అందిస్తారని అన్నారు. పలు రకాల వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించి చికిత్స అందిస్తారని పేర్కొన్నారు. ఈ ప్రత్యేక హెల్త్ క్యాంపులలో పరీక్షలు చేసుకునేవారు ఆధార్ కార్డు తన వెంట తీసు కొని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి నరేష్, వైద్యులు సాకేత్ రెడ్డి, వినయ కుమారి, వెంకటేష్, ఉమామహేశ్వరి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

**సూర్య, హుజురాబాద్**

సేవాపక్షం అభయాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు చిత్రలేఖన పోటీలను బిజెపి మహిళా మోర్చా నాయకులు నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ సెకండరి బాలుర, బాలికల పాఠశాలలో చిత్రలేఖన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు ఒడ్నాల చంద్రిక, పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, కన్వీనర్ గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, యాంసాని శశిధర్, నరాల రాజశేఖర్, సారయ్య, వెంకటేష్, భాగ్య, మంజుల, భాగ్య, అపర్ణ, పావని, భాగ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనము - రైతన్నకు ఆపన్న హస్తము

**సూర్య గన్నేరువరం**

ప్రొఫెసర్ జయశంకర్ తెలం గాణ వ్యవసాయ విశ్వవి ద్యాల యం వారు రాష్ట్ర వ్యాప్త ంగా ప్రతి రెవెన్యూ గ్రామంలో ముగ్గురు రైతులకు, పరిశో ధనా కేంద్రాల్లో అభివృద్ధి చేసిన నాణ్యమైన విత్తనాన్ని సరఫరా చేసి, విత్తనోత్పత్తిని గ్రామంలోనే ప్రోత్సహించేందుకు గ్రామగ్రామాన నాణ్యమైన విత్తనం (Quality Seed in Every Village QSEV) అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామంలో వరి (JGL- 24423) క్షేత్రాలను పరిశీలించి, బెరు కులు తీసివేయాలి అని సూచించారు. పైరులో కొద్దిగా ఆకుముడతను గమనించడం జరిగింది.ఆకుముడత నివారణ కొరకు కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 2g ఒక లీటర్ నీటికి చొప్పున పిచికారీ చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం కరీంనగర్ ప్రధాన శాస్త్రవేత్త డా.బి. రాంప్రసాద్, శాస్త్రవేత్తలు డా. జి. ఉషారాణి, ఇ. ఉమారాణి, మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారి కీర్తి, రైతులు చాడ లక్ష్మా రెడ్డి, పంబాల అనిల్,గ్రామానికి చెందిన ఇతర రైతులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయికి ఆటలకు పురాతన పాఠశాల విద్యార్థుల ఎంపిక

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఈనెల 9, 10 తేదీలలో జరిగిన మండల స్థాయి కబడ్డీ కోకో వాలీబాల్ ఆటల పోటీలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల పురాతన జగిత్యాల చెందిన విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి ఆటల పోటీలకు ఎంపిక కావడం జరిగింది. వీరు వచ్చే నెలలో జరగబోయే ఆటలలో పాల్గొంటారు.




## ప్లాస్టిక్ వినియోగం తగ్గాలి కులవృత్తులను ప్రోత్సహించాలి

**- మానవాళికీ ప్రథమ శత్రువు ప్లాస్టిక్ భూతం**

**- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**

ప్రపంచీకరణ వేగంగా విస్తరిస్తున్న తరుణంలో ప్లాస్టిక్ వినియోగం వేగంగా పెరుగుతోందని, దీంతో మేదరి వృత్తిపై ఆదారపడిన కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ అన్నారు. సెప్టెంబరు 18 ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నాగరిక ప్రపంచంలో అడవులు వేగంగా అంతరించిపోతున్నాయనీ, దీంతో వృత్తిని నమ్ముకున్న మేదరులకు వెదురు దొరకక చేతి వృత్తులపై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. మేదరి కుల ప్రజలతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందనీ, వారి వృత్తి, జీవన విధానం పై అవగాహనా ఉందనీ గత ప్రభుత్వంలో వెదురు పెంచేందుకు అప్పటి ప్రభుత్వం కొంత వెసులుబాటు కల్పించి ప్రయివేట్ స్థలాల్లో సైతం వెదురు పెంచేందుకు తోడ్పాటును అందించిందన్నారు. ప్రజల్లో చైతన్యం రావాలని, ప్లాస్టిక్ నిషేధం దిశగా అడుగులు వెయ్యాలనీమళ్ళీ సంస్కృతి, సాంప్రదాయాలకు జీవం పడాలని ఆకాంక్షించారు ఎమ్మెల్యే.ఎమ్మెల్యే గా సమస్యల పరిష్కారం కొరకు వెన్నంటి ఉండి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మేదరి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు మరమ్మతులు చేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి.

**- మండల బిజెపి శాఖ డిమాండ్**

**సూర్య - కథలాపూర్**



కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యంతోనే దుంపెట చెరువుకు గండి పడిందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వర రావు,మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు మల్యాల మారుతి అన్నారు. గురువారం గండి పడిన చెరువును బిజెపి నాయకులు పరిశీలించి మాట్లాడరు. ఈ చెరువు కు ఇప్పటికీ మూడు సార్లు గండి పడిందని అధికారుల ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. దీంతో మత్స్య కారులు, రెట్కుతులు 80 ఎకరాల వరకు పంట నష్టపోయారని అన్నారు.నాసిరకం పనుల వల్లే చెరువుకు గండి పడిందని, అధికారులు,కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని,చెరువు గండి కి వెంటనే మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు దండిగ లింగం, కథల పురం మాహేశ్, కాశోజీ ప్రతాప్, నరేడ్ల రవి,మల్లేష్, భూమయ్య, శ్రీకాంత్, ఆనంద్ తదితరులు ఉన్నారు.

## బడుగు బహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలి

**- రాష్ట్ర కన్వీనర్ డా. విశారదన్ మహారాజ్**

**సూర్య,రాయికల్**

బడుగు బహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వాలు కృషి చేయాలనీ బిసి, ఎస్సీ,ఎస్టీ హక్కుల,రాజ్యాధికార సాధన జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డా. విశారదన్ మహారాజ్ అన్నారు.మా భూమి రథ యాత్ర లో బాగంగా రాయికల్ మండలంలోని ఒడ్డెలింగపూర్ లోని ప్రభుత్వ ఆస్పత్రి,గిరిజన బాలికల మినీ గురుకుల హాస్టల్ నీ సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకన్నారు. పిల్లల తరగతి గదులు, డార్మెట్స్ లో సరైన వెంటిలేషన్ లేకపోవడం డార్మెట్స్ లోకి వర్షం వచ్చినప్పుడు వాటర్ రావడం లాంటి సమస్యలను గుర్తించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది తక్కువ ఉండడం వల్ల వైద్యం సరిగా అందడం లేదని అన్నారు.ప్రభుత్వం స్పందించి వసతులు కల్పించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మనాల కిషన్,జిల్లా ఇంచార్జ్ శ్రీకాంత్,శ్రీనివాస్,శివ, అశ్రఫ్ జీవన్, స్వామి రామ్,లక్ష్మణ్,స్థానిక జేఏసీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# దసరా వస్తుందోచ్...లాభాల వాటా ఎప్పుడోచ్...?

### -సింగరేణి లో ఎక్కడ చూసినా ఇదే చర్చ

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణలో అతిపెద్ద పండుగ "దసరా".. .సింగరేణి సంస్థలో ఈ పండుగ మరింత జోరుగా ఉంటుంది. సింగరేణి సంస్థ"లాభాల వాటా" కు దసరా పండుగకు లింక్ ఉంటుంది. లాభాల వాటా డబ్బులతో దసరా పండుగకు కుటుంబానికి పనికి వస్తాయనే భారీ ఆశతో కార్మికవర్గం ఎదురుచూస్తుంది. ఇదిగో పులి... అదిగో తోక అనే సామెత మాదిరిగా లాభాల వాటా కానవస్తుంది. సింగరేణి ప్రాంతంలో 11 డివిజన్ లలో 17 ఓపెన్ కాస్ట్ లు, 22 అండర్ గ్రౌండ్ లు ఉండగా సుమారు 43 వేల మంది కార్మికులు, సుమారు 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు ఉన్నారు. వీరందరికి ప్రతి యేటా సెప్టెంబర్ నెల వరకు లాభాల వాటా చెల్లించే వారు. లాభాల వాటా ఈ విధంగా చెల్లించారు. 2009-10వ సంవత్సరంలో లాభాలు రూ.286.01 కోట్లు, లాభాల వాటా రూ.42.88 కోట్లతో 16 శాతం, 2010-11వ సంవత్సరంలో లాభాలు రూ.351 కోట్లు, లాభాల వాటా రూ.56.16 కోట్లతో 16 శాతం, 2011-12వ సంవత్సరంలో రూ.358.27 కోట్లు, లాభాల



వాటా రూ.60.09 కోట్లతో 17 శాతం, 2012-13వ సంవత్సరం లో రూ.401 కోట్లు, లాభాల వాటా రూ.72.18 కోట్లతో 18 శాతం, 2013-14వ సంవత్సరం లో రూ.418 కోట్లు, లాభాల వాటా రూ.83.60 కోట్లతో 20 శాతం, 2014-15వ సంవత్సరం లో రూ.491 కోట్లు, లాభాల వాటా రూ.103. 11 కోట్లతో 21 శాతం, 2015-16వ సంవ త్సరంలో రూ.1001.17 కోట్లు, లాభాల వాటా రూ.23 0.26 కోట్లతో 23 శాతం, 2016-17వ సంవత్సరం లో రూ.395.38 కోట్లు,లాభాల వాటా రూ.98.84 తో 25 శాతం, 2017-18వ సంవత్సరంలో రూ.1212 కోట్లు, లాభాల వాటా రూ.327.84 కోట్లతో 27 శాతం, 2018-19వ సంవత్సరం లో రూ.1766 కోట్లు, లాభాల వాటా రూ.494.48 కోట్లతో 28 శాతం, 2019-20వ సంవత్సరంలో రూ.993.86 కోట్లు, లాభాల వాటా రూ.278.28 తో 28 శాతం, 2020-21వ సంవత్సరంలో రూ.272.64 కోట్లు, లాభాల వాటా రూ.79.74 కోట్లతో 29 శాతం, 2021-22వ సంవత్సరంలో రూ.1227.04 కోట్లు, లాభాల వాటా రూ.368.11 కోట్లతో 30 శాతం, 2022-23వ సంవత్సరంలో రూ.2184 కోట్లు, లాభాల వాటా రూ.700 కోట్లతో 32 శాతం, 2023-24వ సంవత్సరంలో రూ.4701 కోట్లు, లాభాల వాటా రూ.788 కోట్లతో 33 శాతం చెల్లించారు. కాగా 2024-25వ సంవత్సరం కు సంబంధించిన లాభాల వాటా కోసం కార్మికులు "ఎదురు...చూపులు" చూస్తున్నారు. సింగరేణి వ్యాప్తంగా ఎక్కడ చూసినా ఇదే చర్చనీయాంశంగా మారింది. బతుకమ్మ పండుగ ప్రారంభం కావడంతో బట్టల కోసం మహిళలు లాభాల వాటా ఎప్పుడు వస్తుందని చర్చించుకుంటున్నారు. గత సంవత్సరం సెప్టెంబర్ 20వ తేదీన చెల్లించారు. ఈ సారి కూడా ఇదే తేదీ కి వచ్చేనా, మరో 12 రోజుల్లో దసరా ఉంది.

# పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య రామడుగు**

చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామం నుండి మల్యాల క్రాస్ రోడ్డు వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి 50 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటానికి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం రెడ్డి ఆధ్వర్యంలో రామడుగు మండలం గోపాలరావు పేటలో పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఈ రోడ్డు నిర్మాణం కోసం ఎదురు చూస్తున్న రామడుగు మండలం ప్రజలకే కాకుండా నియోజకవర్గంలోని నాలుగు మండలాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో



దూర ప్రయాణం తగ్గుతుం దన్నారు.రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ లకు మండల కాంగ్రెస్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షు డు ఎడవల్లి నరేందర్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేశం మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మరవేని తిరుపతి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్ రేణి గుంట బాపురాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుచ్చన్న లక్ష్మణ్ మల్లేశం రాజిరెడ్డి శ్యామ్ సుంద ర్ రెడ్డి హనుమంతు వెంకటేష్ రాములు మధు వేణు శ్రీనివాస్ రమేష్ సంజివ రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆద్వర్యంలో రక్త దాన శిబిరం

**సూర్య - కథలాపూర్**



మండల యూత్ కాంగ్రెస్ ఆద్వర్యంలో మండల కేంద్రంలో గురువారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పుట్టిన రోజు సందర్భంగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రక్త దానం చేసిన 30 మందికి ప్రశంస పత్రాలను యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నిర్వాహకులు కాశవత్తుల వంశీ,అంబటి రాధ కృష్ణ, రెహన్ తదితరులు అందజేశారు.అంతకుముందు కేక్ కట్ చేసి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు,పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తోట్ల అంజయ్య, అజీమ్, పూండ్ర నారాయణ రెడ్డి,నాగరాజు, హరి ప్రసాద్, చెదలు సత్యా నారాయణ, బైర దేవ్, మల్లేష్, జవ్వాజి రవి, పాల నవీన్,ముదాం శేఖర్, వర్దినేని లింగరావ్, కట్ట శంకర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా డాక్టర్ చీమ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**సూర్య ఓదెల**



మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీమ శ్రీనివాస్ ఓదెల మల్లన్న ఆశీస్సులతో నూరేళ్లు ఆయురారోగ్యాలతో , సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల కోసం అహర్నిశలు శ్రమిస్తూ , రాష్ట్రంలోని ఉద్యమకారులను ఏకం చేస్తూ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని , ఆ భగవంతుని దీవెనతో వారి ఆధ్వర్యంలో ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పడి అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జంగం కొమురయ్య ,గాజుల శివశంకర్ , కందుల అశోక్ పటేల్ ,గుండేటి అశోక్ ,మామిడిసెట్టి శంకరయ్య ,మాటూరి ఎల్లయ్య ,అసరి కొమురయ్య , గాజుల శ్రీచరణ్ ,గంధం రవి , ఈదా కిషోర్ ,పల్లపు మల్లేష్,కర్రె ప్రభాకర్ రెడ్డి , వేల్పుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చేతిరాతలో జిల్లా ప్రథమ విజేతకు ఎమ్మెల్యే సన్మానం

**సూర్య, చొప్పదండి**



కరీంనగర్ జిల్లా చేతిరాత పోటీలలో జిల్లా ప్రథమ విజేతగా నిలిచిన జడ్పీ హెచ్ఎస్ గర్ల్స్ చొప్పదండి విద్యార్థిని మెట్టుపల్లి సింధూను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తన క్యాంపు కార్యాలయంలో శాలువాతో సన్మానించారు. అనంతరం విద్యార్థినిని అభినందించి రూ,2500 నగదును ప్రోత్సాహక బహుమతిగా అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేతిరాతతో విద్యార్థులు తమ విధి రాతను మార్చుకోవచ్చని అన్నారు. విద్యార్థులు నిత్యం పుస్తకాలతో స్నేహం చేసి ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు. చదువుతోపాటు అంతర్గత ఆసక్తులను,నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు.కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జంగం శ్రీనివాస్,ఉపాధ్యాయులు భబిత,పల్లవి,తిరుపతి పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆదికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన.. మున్నూరు కాపు సంఘం సభ్యులు..

**సూర్య బోయినపల్లి..**

వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీను పుట్టినరోజు సందర్భంగా గురువారం వేములవాడలో బోయినపల్లి మండల మున్నూరు కాపు సంఘ సభ్యులు ఘనంగా శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తడగొండ మాజీ సర్పంచ్ చిందం రమేష్ మండల మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి అమిరిశెట్టి భూమిరెడ్డి, గుండన్న పల్లి మాజీ ఉపసర్పంచ్ రాధా అంజయ్య, చేపూరి సుధాకర్ తదితరులున్నారు.

## నంచర్ల రామాలయంలో స్వచ్ఛభారత్

**సూర్య పెగడపల్లి**



మండలంలోని నంచర్ల గ్రామంలో 1300 సంవత్సరాల క్రితం నిర్మించబడిన అతి ప్రాచీనమైన అఖిలాం డకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో గురువారం బిజెపి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి అధ్యక్షతన స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని, పలుసేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామాలయంలో భారత ప్రధాని దామోదర్ దాస్ నరేంద్ర మోడీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భారతదేశాన్ని సుభిక్షంగా పాలించి భారత ప్రజలకు రక్షకునిగా సేవకుడిగా సేవలు ప్రజలకు అందజేసేలా శ్రీరామచంద్రుడు సహకరించాలని సీతా సమేత శ్రీరామచంద్రుని నాయకులు వేడుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని పరిసరాలను పరిశుభ్రం చేసి పిచ్చి మొక్కలను తొలగించారు.ఈకార్యక్రమమంలో బిజెపి నాయకులు మర్రిపల్లి సత్యం, కట్ట మహేష్, జక్కుల హరీష్, చింతకింది అనసూయ, తోడేటి గట్టయ్య, సాయిల్ల తిరుపతి, కడారి జనార్దన్ అంకం అనిల్, చేపూరి సురేశ్, నిఖిల్ గౌడ్ పలుమారు అంజన్న తదితరులు పాల్గొన్నారు.

## సంచలనంగా మారిన మనీ ల్యాండింగ్

### - ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్న ఆంధ్ర ప్రదేశ్ సైబర్ క్రైమ్ పోలీసులు

**సూర్యమల్యాల**

మల్యాల మండలంలో మనీ ల్యాండింగ్ కేసు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బుధవారం రాత్రి మండలానికి చెందిన ఇద్దరు యువకులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతి జిల్లాకు చెందిన సైబర్ క్రైమ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు జిల్లా వ్యాప్తంగా సంచలనంగా మారింది. మండలానికి చెందిన మరో వ్యక్తి ఈ కేసులో కీలకంగా మారినట్లు విశ్వసనీయ సమాచారం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడి అకౌంట్లో నుండి డబ్బులు మాయం కావడం సైబర్ క్రైమ్ కు గురికావడంతో ఈ కేసును సైబర్ క్రైమ్ పోలీసులు సీరియస్ గా తీసుకొని విచారణ జరుపుతున్నట్లు సమాచారం. ఆ కీలకంగా మారిన వ్యక్తి ఎవరు? అతనితో ఈ ఇద్దరు యువకులకు ఉన్న సంబంధం ఏంటి? వీరి అకౌంట్లో నుండి ఎంత రూపాయల లావాదేవీలు జరిగాయి? వీటికి కీలక సూత్రధారి ఎవరు అనేది ఈ యువకుల విచారణలో తెలిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.